జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -51 ఆదివారం -19-11-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

కత్రీనాతో కలిసి డ్యాన్స్ చేసిన సల్మాన్

8లో

రుణమాఫీని మిత్తితో

సహా కట్టిస్తాం

- రైతులు ఎవరూ రందీ పెట్టుకోవద్దు

-కామారెడ్డి ప్రచారంలో కెటిఆర్ హామీ

కామారెడ్డి,నవంబర్18 జనవాహిని

మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించే బాధ్యత మాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పరిధిలోని బీబీపేట్‌లో నిర్వహించిన రోడ్డు షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కరోనాతో రెండేండ్ల పాటు లక్ష కోట్లు నష్టం వచ్చింది. పిండి కొద్ది రొట్టెలాగా.. రుణమాఫీ రూ. 19 వేల కోట్లకు గానూ రూ. 14 వేల కోట్లు నిండింది. ఇంకా రూ. 5 వేల కోట్లు మిగిలింది. అది కూడా బరాబర్ ఇచ్చే బాధ్యత మాదే. దయచేసి ఎవరూ రందీ పెట్టుకోవద్దు. రూ. 2 వేల కోట్లు మిత్తి పైసలు కూడా బరాబర్ కట్టించే బాధ్యత మాది.. మీ మీద భారం వేయం.

కమీషన్ల కేసీఆర్..

- కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదే
- అవినీతితో నిండిన కారు..
- మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేయాలి
- బీజేపీకి వేసే ఓటు తెలంగాణ, దేశ భవిష్యత్తును మారుస్తుంది
- నల్గొండ విజయ సంకల్ప సభలో అమిత్? షా
- నిధులను దుర్వినియోగం చేస్తున్న సిఎం కేసీఆర్
- బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిసాధ్యం
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేసీఆర్ విఫలం
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

నల్గొండ/గద్వాల: నవంబర్18 **జనవాహిని** బీజేపీకి మీరు వేసే ఓటు తెలంగాణ.. దేశ భవిష్యత్తును మారుస్తుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. అవినీతితో నిండిన కారును మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీషన్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. నల్గొండలో ఏర్పాటు చేసిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న ఆయన.. బీఆర్?ఎస్? లక్ష్యంగా విరుచుకుపడ్డారు.

స్మార్ట్ సిటీ కింద నల్గొండ అభివృద్ధికి మోదీ సర్కార్ రూ.400 కోట్లు ఇచ్చిందని అమిత్? షా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కేసీఆర్ దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్?ఎస్? రెండూ

- మిగతా 2లో పేజీలో

ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి

- ముధోల్ లో దత్తత తీసుకుంటాను
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదు
- మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

వివరాలు 2లో

బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

- ఈటెల రాజేందర్ లక్ష్యంగా రాములమ్మ ఫైర్
- బండి సంజయ్‌ను తొలంగించడంతోనే బిజెపి ఫినిష్
- కెసిఆర్ అవినీతిపై బిజెపి డొల్ల మాటలు
- అవినీతిపై చర్యలు తీసుకోవడంలో వెనక్కితగ్గారు
- బిజెపి, బిఆర్ఎస్‌లు ఒక్కటేనని రుజువయ్యింది
- అందుకే బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరా

హైదరాబాద్ **జనవాహిని** నవంబర్18 బిజెపిలో కెసిఆర్ కోవర్టులు ఉన్నారని, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో ఇక బిజెపిలో ఇమడలేక కాంగ్రెస్‌లోకి వచ్చానని విజయశాంతి అన్నారు. కేసీఆర్ అవినీతిపై అన్ని ఆధారాలు ఉన్నాయని ఆయనపై చర్యలు తీసుకుంటామని, అరెస్టు చేస్తామని చెప్పిన బిజెపి మాట తప్పిందని అన్నారు.

మిగతా 2లో

2లో

భారత్-ఆసీస్

ఫైనల్ పోరు..

హెడ్ టూ హెడ్ రికార్డులు ఎలా ఉన్నాయంటే?

- నాడు..నేడు ఎలా ఉందో గ్రామాల్లో చర్చ చేయాలి
- ఎవరో చెప్పిండని ఓటేసి బాధపడొద్దు
- ఎవరికి ఓటేస్తే బాగుపడతమో ఆలోచన చేయాలి
- ఐదేళ్ల భవిష్యత్‌కు ఓటు వజ్రాయుధం లాంటిది
- చేర్యాల సభలో సిఎం కెసిఆర్ పిలుపు

సిద్దిపేట,నవంబర్18 **జనవాహిని**

ఎన్నికల్లో ఆషామాషీగా, అలవోకగా.. చిన్నాయన చెప్పిండని.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయొద్దని.. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. పదేళ్లకు ముందు తెలంగాణ..పదేళ్ల తరవాత తెలంగాణ ఎలా ఉందో గుర్తించి ఓటేయాలన్నారు. తెలంగాణ కోసం గత పదేళ్లుగా ఎంతో కృషి చేస్తున్నామని, దానిని తిరిగి నిలబెట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజాస్వామ్య పక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదన్నారు. ఎక్కడైతే వచ్చిందో ఆ దేశాలు బ్రహ్మాండంగా దూసుకుపోతున్నాయి. మనదగ్గర ఎలక్షన్లు వచ్చిన యంటే అన్నీ అబద్ధాలు, అభాండాలు, బద్నాంలు, బట్టకాల్చిమీదేసుడు, లొల్లులు, కొట్లాడుకునడు.. కత్తులుపట్టి పొడుసుడు ఇవన్నీ కళ్లారా చూశాం. అమెరికాలాంటి దేశాల్లో సభలు కూడా జరుగవ్. టీవీల్లోనే మాట్లాడుతరు. పార్టీ పాలసీ చెబుతరు. దానిపైనే ప్రజలు ఓటేస్తరు. ఆ పరిణితి కొంచెం కొంచెం వస్తున్నప్పటికీ ఇంకా రావాల్సిన అవసరం ఉంది. మన దేశంలో అది బాగా రావాలని మనసారా కోరుకుంటున్నానన్నారు

- మిగతా 2లో పేజీలో

ఐదేళ్ళ తెలంగాణ అభివృద్ధి పై చర్చించండి

ఎపిలో అరాచక, అక్రమ పాలన

- ఇసుక దందాలతో నేరుగా జగన్‌కు ముడుపులు
- అక్రమాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు
- ఎస్సీ,ఎస్టీలపై కూడా దాడులతో బెదరింపులు
- బురిలంక రేవు వద్ద ఇసుక తవ్వకాలను పరిశీలించిన బిజెపి,జనసేన
- ప్రభుత్వ తీరును ఎండగట్టాలని పురందేశ్వరి పిలుపు

2లో

పదేళ్ల తెలంగాణ అభివృద్ధిపై చర్చించండి

(మొదటి పేజీ (తరువాయి)

.ఎన్నికల్లో పార్టీకొకరు నిలబడుతరు. ఎట్లయిన 30వ తారీఖున ఓట్లు పడుతయ్. 3 తారీఖున లెక్కబడుతరు. ఆడికి దుకాణం అయిపోతది. ఇది జనరల్‌గా మనకు తెలిసిన లెక్క. అసలు లెక్క అది కాదు. ఎన్నిక వస్తే ఏం జరగాలంటే.. నిలబడ్డ వ్యక్తి గుణం, గణం చూడాల్సిందే. ఎలాంటి వ్యక్తి ? ఏం చేస్తడో చూడాలి. ముఖ్యంగా అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలి. ఆ పార్టీల నడవడిక, దృక్పథాన్ని పరిశీలించాలి. రాష్ట్ర ఆర్థిక స్థితి గురించి వాళ్ల అవగాహన ఏంది. వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఎటు తీసుకుపోతరు? ఈ విషయంపై ప్రతి గ్రామంలో చర్చ జరిగితే అది నిజమైన ప్రజాస్వామ్యం. అప్పుడు తెలివితోని ఓటు వేసినట్లవుతుంది. తప్పకుండా తెలివికల్ల ప్రభుత్వం వస్తుందన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నేను చెప్పే నాలుగు మాటలను గ్రామాల్లో చర్చ పెట్టాలి. నిజానిజాలు తేల్చాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉండే ఒకేఒక వజ్రాయుధం ఓటు. అది సామాన్యమైటువంటిది కాదు. ఆషామాషీగా అలవోకగా.. మా చిన్నాయన చెప్పిండు.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయాల్సింది కాదు. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలి. ఐదుసంవత్సరాలు రాష్ట్రం తలరాతను, తద్వారా మనందరి తలరాతను ఓటు మారుస్తుంది. చైతన్యం లేని ప్రజలను చైతన్యవంతం చేయాలి. చైతన్యం ఉన్న యువత వాస్తవాలపై చర్చ పెట్టాలి. అప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి వచ్చే అవకాశం ఉంటుంది. మేలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర మీ అందరి కండ్ల ముందే ఉన్నది. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజల

హక్కుల కొసం. పని చేస్తున్నది కూడా తెలంగాణ కొసమె. కాంగ్రెస్ చరిత్ర కండ్ల ముందున్నది. బీఆర్ఎస్ మీ ఆశీర్వాదంతో పదేళ్లుగా అధికారంలోకి ఉన్నది. అంతకు ముందు కాంగ్రెస్ 50 సంవత్సరాలు అధికారంలో ఉంది. 50 సంవత్సరాల
కాలంలో వాళ్లు ఏం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ నడక ఏంది? అనేదానిపై చర్చించాలి. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం. కాంగ్రెస్ చరిత్రనేమో ఉన్న తెలంగాణను ముంచింది. మన తెలంగాణ మనకే ఉండే. దాన్ని జబర్దస్తగా తీసుకుపోయి తెలంగాణ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో కలిపి 58 ఏళ్లు ఏడిపించారు. 1969 సంవత్సంలో పిట్టల్లా 400 మందిని కాల్చి చంపారు. 2001 మనందరం కలిసి మొదలుపెడితే 2004లో చాలా కుట్రలు చేశారు. చివరకు నాకు తిక్కరేగి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ వచ్చుడో ఏదే ఒకటి తేలాలని ఆమరణ దీక్షకు దిగితే.. ప్రజలు ఉప్పెలా ఉద్యమాలు చేస్తే.. 33 పార్టీలు మద్దతు లేఖలు ఇచ్చిన తర్వాత దిక్కులేదురా అని తెలంగాణ ఇచ్చేందుకు ముందువచ్చారు. ఇది మీ కండ్ల ముందే జరిగిన చరిత్ర. నేను భారతం, రామయణం చెబుతలేను. ఇవాళ పదేళ్లయ్యింది తెలంగాణ వచ్చి. మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం నడుస్తున్నది. మనం ఓ మార్గం వేసుకున్నాం. తెలంగాణ వచ్చిన నాడు.. రాక ముందు.. పదేళ్లకు ముందు ఎలా ఉందో ఆలోచన చేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనతో పొత్తు పెట్టుకుంటమని ముందుకువచ్చారు. తెలంగాణ ఇస్తమని మాట ఇచ్చారు. మరి 2004లో పొత్తుతో ఇక్కడ, ఢిల్లీలో అధికారం వచ్చింది. 2005, 2006లో తెలంగాణ ఇవ్వాల్సి ఉన్నా.. ఇవ్వకుండా ధోఖా చేసింది మనం మొండిగా కొటా్లడం. రాజీపడలేదని అన్నారు. ఎట్లన్న మూవ్‌మెంట్‌ను కిందమీద చేయాలని చూశారు. ఎమ్మెల్యేలను కొనాలని చూశారు. టీఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూశారు.

భారత్-ఆసీస్ ఫైనల్ పోరు..

హెడ్ టూ హెడ్ రికార్డులు ఎలా ఉన్నాయంటే?

వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్ మ్యాచ్‌కు అంతా సిద్ధమైంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న టైటిల్ పోరులో భారత్-ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి.
ఈ తుది పోరు కోసం ఇరు జట్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమించాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ను ప్రత్యేక్షంగా వీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ హాజరు కానున్నారు.ఈ మెగా పోరు నేపథ్యంలో వన్డే వరల్డ్‌కప్‌లో భారత్-ఆస్ట్రేలియా హెడ్ టూ హెడ్ రికార్డులు ఎలా ఉన్నాయో ఓసారి పరిశీలిద్దాం. వన్డే ప్రపంచకప్ చరిత్రలో ఇరు జట్లు ఇప్పటివరకు 13 మ్యాచ్‌ల్లో ముఖాముఖి తలపడ్డాయి. అందులో ఎనిమిది సార్లు ఆస్ట్రేలియా విజయం సాధించగా.. టీమిండియా ఐదు మ్యాచ్‌లలో గెలుపొందింది.అయితే చివరి మూడు మ్యాచ్‌ల్లో రెండు సార్లు ఆసీస్‌పై భారత్ విజయం సాధించింది. ఈ ఏడాది టోర్నీ లీగ్ మ్యాచ్‌లో ఆసీస్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. కాగా భారత్ విజయం సాధించిన ఐదు మ్యాచ్‌ల్లో.. మొదట బ్యాటింగ్ చేస్తూ గెలిచినవి రెండు, ఛేజింగ్ చేస్తూ మూడు మ్యాచ్‌ల్లో విజయభేరి మోగించింది.ఇక ఓవరాల్ వన్డేల్లో కూడా భారత్‌పై ఆసీస్‌దే పై చేయి. ఇప్పటివరకూ ఆస్ట్రేలియా, ఇండియా 150 వన్డేల్లో ముఖాముఖి తలపడ్డాయి. ఇందులో 83 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా విజయం సాధించగా.. 57 మ్యాచ్‌ల్లో టీమిండియా గెలుపొందింది. 10 మ్యాచ్‌ల్లో ఎటువంటి ఫలితం తేలలేదు. అయితే ఈ మధ్య కాలంలో ఆసీస్‌పై భారత్ పైచేయి సాధిస్తూ వస్తుంది. వరల్డ్‌కప్‌కు ముందు ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.

ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి

హైదరాబాద్,నవంబర్18 రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదని.. అవన్నీ ఒకటేననీ.. ఆ కూటమి తెలంగాణలో మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమవుతాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు.ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి ఎక్కువ అయిపోయిందని అన్నారు. నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్థానిక అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. యువతకు ఆవేశం ఉండాలని.. ఓటును ఆలోచించి వేయాలని సూచించారు. బీజేపీ భైంసాను మైసాగా మార్చే ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి మతవిద్వేశాలు రెచ్చగొడుతూ తెలంగాణ రాష్ట్రాన్నే భైంసా ప్రాంతంగా మార్చాలని కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ముధోల్?కు రైల్వే లైన్ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన నగదు మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్నాయని.. బీజేపీ దానికి వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని మళ్లీ గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధాని మోదీ మద్దతు ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ భయపడుతోందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు తనని జైళ్లో ఉంచారని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదని.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ రూ.5 లక్షల కోట్లు అప్పులు చేశారని.. తల ఒక్కరి మీద సుమారు రూ.లక్షా ఇరవై వేలు అప్పు పెట్టారని బండి సంజయ్ అన్నారు.

రుణమాఫీని మిత్తితో సహా కట్టిస్తాం

కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటో పోతే వార్త. ఇది వాస్తవం. కాంగ్రెసోళ్లు గతంలో ఆరు గంటల కరెంట్ అన్నరు.. ఎన్నడూ మూడు గంటలు దాటి ఇవ్వలేదు వ్యవసాయానికి. అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోయి ఆగమైన బతుకులు ఎన్నో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. పాము కాట్లు, తేలు కాట్లు. అర్ధరాత్రి బావుల కాడికి పోతుంటే నక్సలైట్లు అని పోలీసుళ్లు కాల్చి చంపిన రోజులను గుర్తుకు తెచ్చుకోండ్రి. కాంగ్రెస్ హయాంలో కేవలం కరెంట్ మాత్రమే కాదు.. ఎవుసం మాత్రమే నాశనం కాలేదు.. చెరువులో ఎండిపోయాయి. బోర్లలో నీళ్లు ఉండేవి కావు. మంచినీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే పరిస్థితి. ఎండిపోయిన వరితో సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు. మద్దతు ధర దొరికేది కాదు.. కొనుగోలు కేంద్రాల్లేవు. ఇప్పుడు రోడ్లపై పుట్లకు పుట్లకు వడ్లు పండుతున్నాయి. ఇవాళ ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు కనబడుతున్నాయి అని కేటీఆర్ తెలిపారు. అసైన్డ్ భూముల మీద కూడా మీకే హక్కులు కల్పిస్తాం. కావాలంటే అమ్ముకోవచ్చు, పిల్లలకు ఇచ్చుకోవచ్చు. బ్యాంకులో ఆ భూమి కాగితాలు పెట్టి లోన్లు కూడా తీసుకోవచ్చు.ఫాల్తూ గాడు వచ్చి చెప్పే ఫాల్తూ మాటలు నమ్ముతారా..? గల్లీతో సంబంధం లేనోడికి.. ఢిల్లీ మాట వినేటోడి తోటి పనులు అవుతాయా..? కేటీఆర్ ప్రశ్నించారు. లిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు వస్తరని చెప్తరు. అట్ల ఇవాళ కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు. మరి కామారెడ్డికి కేసీఆర్ వస్తే మీకు ఏం డోఖా ఉంటదో ఆలోచించండి. మాకు గోదావరి నీళ్లు వస్తాయి. ప్రతి ఊరికి నిధులు వస్తాయి. ప్రతి మండలంలో కాలేజీలు వస్తాయి. అన్ని మంచిగా జరుగుతాయి. నేను సింగిల్ విండో చైర్మను నుంచి ఎమ్మెల్యేదాకా ఎదిగాను. కేసీఆర్ ఆశీర్వాదంతో కేబినెట్ ర్యాంకులో ప్రభుత్వ విప్‌గా ఉన్నా. సార్ దయ ఉంటే వేరే పదవికి కూడా వస్తది కానీ.. కామారెడ్డి బాగుపడాలని కేసీఆర్‌ను ఆహ్వానించానని తెలిపారు. మంచి మనసున్న ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని కేటీఆర్ ప్రశంసించారు.

ఎపిలో అరాచక, అక్రమ పాలన

కాకినాడ,నవంబర్18 ఏపీలో నేడు అరాచక పాలన సాగుతోందని బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. శనివారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో విద్వేషపూరిత పాలనను నేడు మనమంతా చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఇసుకను దోచుకుంటూ.. కోట్లు కూడేసుకుంటున్నారు. ఎవరైనా ఇసుక అక్రమాలపై ప్రశ్నిస్తే.. సమాధానం మాత్రం చెప్పరు. అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ.. వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారు. వైసీపీ ప్లెక్సీ చింపారని హోంమంత్రి నియోజకవర్గంలోనే ఒక ఎస్సీ యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడు. నా ఎస్సీ, నా ఎస్టీ అని చెప్పుకునే జగన్ ఆ కుటుంబానికి ఏమి న్యాయం చేశారని ప్రశ్నిస్తున్నా. సామాజిక న్యాయం పేరుతో బస్సు యాత్ర ప్రచార ఆర్భాటమే. చనిపోయిన యువకుడి కుటుంబానికి సామాజిక న్యాయం ఏం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను, మోదీ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. గ్రామగ్రామాన ఉన్న బీజేపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఈ అంశాలను వివరించాలని పురంధరేశ్వరి తెలిపారు. అడ్డగోలుగా ఇసుక దందా సాగుతోందని పురందేశ్వరి ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం బురిలంక రేవు వద్ద ఇసుక తవ్వకాలను బీజేపీ, జనసేన నేతలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి నర్సరీ రైతులు ఇసుక అక్రమాలను ఇరు పార్టీల నేతలకు వివరించారు. దశాబ్దాలుగా ఇలాంటి ఇసుక దందా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికైనా చెప్తే చంపేస్తాం, కాల్చిపారేస్తాం అనేలా బెదిరిస్తున్నారని వాపోయారు. బుర్రలంకలో ఇసుక ర్యాంపుల్లో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని పురందేశ్వరి మండిపడ్డారు. నాలుగు ఐదు కిలో మీటర్ల మేర లారీలు క్యూ లైన్‌లో ప్రమాదకరంగా ఉన్నాయని ఆరోపించారు. వైసీపీ ఆగడాలకు కడియం నర్సరీ రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పర్యావరణ నిబంధనల ప్రకారం మిషనరీతో తవ్వకాలు జరుగుతున్నాయని.. దీనివల్ల ధవళేశ్వరం బ్యారేజ్ తో పాటు పర్యావరణానికి ముప్పు ఉందన్నారు. కంపెనీ పేరు లేకుండా బిల్స్ ఉన్నాయని, ఢిల్లీలో ఉన్న వారి పేరుతో ఇక్కడ తవ్వకాలు ఇల్లీగల్ గా జరుగుతున్నాయని ఆరోపించారు.
ఆంధ్రాలో ఇసుక సరఫరా దోచుకో దాచుకో అన్న చందాన జరుగుతోందని మండిపడ్డారు. జేపీ సంస్థ ముసుగులో అడ్డగోలుగా ఇసుక దందా సాగిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీలో వచ్చే సొమ్మంతా తాడేపల్లికే వెళ్తోందన్నారు. నదీ గర్భంలో యంత్రాలతో తవ్వకాలు చేయొద్దన్న హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు మే నెలతో పూర్తి అయ్యాయి. నేటికీ ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతుండడం వైసీపీ ప్రభుత్వ దోపిడీకి అద్దం పడుతోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై మేము మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నాం ్నారు. రుజువులతో మేము మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పటం లేదన్నారు.

కమీషన్ల కేసీఆర్..

(మొదటి పేజీ (తరువాయి)

కుటుంబ పార్టీలే అని విమర్శించారు. తమ వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే ఆ పార్టీల లక్ష్యమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ గెలిస్తే.. సీఎం అయ్యేది తమ వారసులుకాదని.. బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని పునరుద్ఘాటించారు. మిషన్ భగీరథ పేరుతో బీఆర్?ఎస్? నేతలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అమిత్? షా ఆరోపించారు. మియాపూర్ భూ కుంభకోణంలో వేల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల కమీషన్లు తీసుకున్నారని.. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని స్పష్టం చేశారు. బీజేపీకి మీరు వేసే ఓటు తెలంగాణ.. దేశ భవిష్యత్‌ను మారుస్తుంది. అవినీతితో నిండిన కారును మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేసే



సమయం వచ్చింది. కమిషన్ల కెసిఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదే. కాంగ్రెస్, బీఆర్?ఎస్? రెండు కూడా కుటుంబ పార్టీలే. తమ వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే కుటుంబ పార్టీల లక్ష్యం. భారతీయ జనతా పార్టీ గెలిస్తే.. సీఎం అయ్యేది మా వారసులు కాదు. బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం అమిత్ షా గద్వాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..“కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం. బీసీలకు బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్‌లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది. 2జీ కేసీఆర్ - కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలాయి. తెలంగాణలో బీఆర్ఎస్‌కు విముక్తి కల్పించండి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జరగనుంది.

బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

(మొదటి పేజీ (తరువాయి)

అయితే ఈ కారణంతోనే తాను బీజేపీలో చేరానని కానీ ఇప్పుడు బీజేపీ , బీఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో మళ్లీ కాంగ్రెస్‌లోకి రాలేక తప్పలేదన్నారు. రెండు రోజుల కిందటి వరకూ బీజేపీలో ఉన్న ఆమె ఆమె.. రాజీనామా చేసి మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరానని పాత మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కారణం బీజేపీ పెద్ద తప్పు చేయడమేన్నారు. ఉద్యమ నాయకురాలుగా , పార్లమెంట్ లో కొట్లాడిన తెలంగాణ నాయకురాలుగా ఉన్నానని.. రాష్ట్రమే ముఖ్యమని 25 సంవత్సరాలు పనిచేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్ విడిచి బీజేపీ కి వెళ్ళడానికి కారణం.. కేసీఆర్ అవినీతిపరుడిని అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామని ఉద్యమకారులకు బీజేపీ అధిష్టానం మాట ఇచ్చిందన్నారు. కేసీఆర్ పై చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తో బీజేపీ లో చేరామన్నారు. నెలలు ,సంవత్సరాలు గడిచిన కేసీఆర్ పై చర్యలు తీసుకోలేదనన్నారు. మోడీ , అమిత్ షా , నడ్డా ని అడుగుతున్నానని ఆధారాలన్నీ ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు. తెలంగాణకి ఎప్పుడు వచ్చినా కేసీఆర్ అవినీతిపరుడు ,కుటుంబ పాలన అని విమర్శిస్తారన్నారు. కేసీఆర్ అవినీతి పై ఆధారాలతో సహా వారి దగ్గర ఉన్నాయని.. ఏటీఎం , కుటుంబ పాలన ,దొంగ అని వచ్చి చెప్తారని కానీ ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు. ప్రధాని మోదీకి పూర్తి మెజారిటీ ఉండికూడా కేసీఆర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అందుకే బీజేపీ ,బీఆరెస్ ఒకటేన్నారు. తెర ముందు ఒకలా..తెర వెనుకాల ఒకలా మాట్లాడు తున్నారని విమర్శించారు. ప్రజలు ,బీజేపీ కార్యకర్తలు , ఉద్యమకారులు పిచ్చోళ్ళు అయ్యారన్నారు. చివరి నిముషం వరకు యాక్షన్ తీసుకుంటారని చూశా కానీ.. ఏ చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోవడంతో పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరానన్నారు. బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆయనను ఎందుకు తీసేస్తున్నారని చెప్పాను.. ఎన్నికలకు 4 నెలల ముందు అధ్యక్షుడు మారిస్తే బీజేపీ డిజస్టర్ అవుతుందని చెప్పా... అయినా మార్చారన్నారు. బీజేపీలో ఒక నాయకుడిని మొక్క నాటినట్టు నాటారు.. ఆ నాయకుడే అధ్యక్షుడిని మార్చాలని పదే పదే చెప్పారు. చివరికి మార్చారన్నారు. సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసిందని విజయశాంతిసంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఈటల రాజేందర్‌ను ఉద్దేశించి రాములమ్మ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?.. బీజేపీ దానికదే నాశనం అయిందని విజయశాంతి అన్నారు. శనివారం నాడు ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. బండి సంజయ్‌ని సడెన్‌గా తీసేశారు. బండి సంజయ్‌ని తీసేయవద్దని చెప్పాను.సంజయ్‌ని తీసివేయడం లేదని మాకు చెప్పి సడన్‌గా అధ్యక్ష పదవీ నుంచి తప్పించారు. బీజేపీ తప్పు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీలో చేరాను. తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశానని వివరించారు. ఉద్యమకారులకు బీజేపీ మాట ఇచ్చింది. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నమ్మకాన్ని ఇచ్చింది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్లాను. బీజేపీలోకి వెళ్లి నెలలు, సంవత్సరాలు గడిచినా కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేదు.

కార్మిక కుటుంబాలకు పాలేరుగా పని చేసా

- రామగుండం ప్రాంతాన్ని స్మార్ట్ సిటీ చేస్తా
-కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తా
-సింగరేణి కార్మికుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడతా

రామగుండం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి: రామగిరి. (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)ఈరోజు అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ (%ూూూ%) లో గని కార్మికులను కలిసి నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని గని కార్మికులను కోరడం జరిగింది..నేను సింగరేణి కార్మికురాలు బిడ్డని నాకు అన్న తమ్ముళ్లు ఎవరు లేరు సింగరేణి కార్మికులే నాకు అన్న తమ్ముళ్లు అని అన్నారు..రామగుండం నియోజకవర్గం లో ఎప్పుడు కూడా వినుత తీర్పు ఇస్తున్న రామగుండం ప్రజలు కష్టపడ్డ వారికి పట్టం కడతారని తెలంగాణ ఉద్యమంలో అనేకంగా కష్టపడ్డ నన్ను ఈరోజు టికెట్ ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ అవమాన పరిచిందని..బిజెపి పార్టీ అక్కున చేర్చుకున్నదాని తను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని అన్నారు.. రామగుండం ఆడబిడ్డగా నాకు ఓటేసి గెలిపించాలని 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒక పైసా కూడా అవినీతి చేయకుండా ఓటమి ఎరగని నాయకురాలినని ఎప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు..ఈ కార్యక్రమంలో %దీమీ% రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, %=+%-3 ఉపాధ్యక్షుడు అరకాల ప్రసాద్, రామగిరి మండల ఇంచార్జ్ మోలుమూరి శ్రీనివాస్, మామిడి స్వామి,సురేష్,రాజు, మంథని ఐటి సెల్ కన్వీనర్ తోట్ల రాజు,సీనియర్ నాయకులు యాట బుమేష్, రేణుకుంట్ల విజయ్ తదితరులు పాలుగోన్నారు

ఈ పాపం ఎవరిది

- డ్రైవర్ నిర్లక్ష్యానికి మూడేళ్ల చిన్నారి మృతి
-చిన్నారిని చిదిమేసిన స్కూల్ బస్సు



మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా.జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది సోదరుడికి తోడుగా స్కూల్ బస్సు వద్దకు వచ్చిన చిన్నారి భవిష్య ప్రమాదవశాత్తు రచన గ్రామర్ హై స్కూల్ బస్సు ముందు చక్రాల కింద పడి మూడేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానమే కారణమని స్థానికులుమండిపడ్డారు,స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రచన గ్రామర్ హై స్కూల్ డ్రైవర్ ప్రవీణ్ని అదుపులోకి తీసుకున్నారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు,తీవ్రగాయాలైన చిన్నారిని తల్లిదండ్రులు స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా పాప మృతి చెందినట్లుగా ధ్రువీకరించిన వైద్యులు,చిన్నారి మృతితో ఆనంద్ నగర్ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలోవిషాదం అలుముకుంది,చిన్నారి మృతదేహం వద్ద తల్లిదండ్రులు రోదించిన తీరు అక్కడున్న వారిచేత కంటతడి పెట్టించింది..

బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన పసుపు వర్ణ ఆక్టివిటీ.

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. జనవాహిని న్యూస్.నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల నందు పసుపు కలర్ ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పసుపు వర్ణము దుస్తులు ధరించి పసుపు కలర్ వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా పసుపువర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పసుపు వర్ణం శుభానికి సూచన అని తాజాదనానికి సంతోషానికి పాజిటివిటీగా,క్లారిటీగా శక్తివంతంగా,ఉత్సాహవంతంగా, నీతికి,నిజాయితీకి సూచకమని తెలిపారు. ఈ కలర్ ఆహార పదార్థాలు పిల్లలను ఎంతో ఆకర్షించడం,చిన్నపిల్లల పడక గదిలో కూడా పిల్లలకి పాజిటివ్ తరంగాలను పడేలా పసుపు రంగు కలర్ గోడలకు పూస్తారు. ఇంత విశిష్టత కలిగిన పసుపు వర్ణం రోజున జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత, విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్టింది ఇక్కడే చచ్చేది ఇక్కడే-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

ప్రజాసేవ కోసం ప్రాణాల సైతం లెక్కచేయను

నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వాగ్దానం

రేషన్ కార్డు లేక ఎంతో మంది నిరుపేదలు ఆవేదన వ్యక్తం

గత ప్రభుత్వాలు కాంగ్రెస్,బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదు

మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఇస్మాయిల్ ఖాన్ గుడా, యన్నంపేట్, రాజీవ్ గృహకల్ప, అన్నోజిగూడ, నారపల్లి, పోచారం, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు పాల్గొని పార్టీ కార్యాలయలు ప్రారంభించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృతి దళితున్ని ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాట ఇచ్చారు దాన్ని మర్చిపోయారని. గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ఎంతో మంది నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని గత ప్రభుత్వాలు కాంగ్రెస్,బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక సమస్యను దగ్గర ఉండి పరిష్కరిస్తానని నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వాగ్దానం చేశారు..

బిఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక

పెద్దపల్లి: రామగిరి జన వాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
రామగిరి మండలంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాత్రి టీబీజీకేఎస్‌కు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా రామగిరి మండలం ఎన్నికల ఇంచార్జీ మద్దిపాటి శ్రీనివాస్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో మంథనిప్రాంతంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై యూత్ ప్రెసిడెంట్ వెంకటేశ్,శ్రీకాంత్ ఉదయ్ అధ్వర్యంలో పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. పుట్ట మధన్నకు అండగా నిలిచి ఆయన చేస్తున్న సేవల్లో తమవంతు సాయం అందిస్తామని, అలాగే రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో పోరండ్ల శ్రీకాంత్, కారమ్ సంపత్, కిషోర్, సుద్దాల శ్రీకాంత్, అనిల్, ఉదయ్, మధు, ప్రసాద్, వెంకటేష్, దినేష్, తిరుపతి, వంశీ, బన్ను, మనోజ్, అనపర్తి రాకేష్, సుద్దాల వెంకటేష్, సురేష్, అక్షయ్‌లతో పాటు టిబిజికేస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, వైస్ ఎంపీపీకాపురబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షుడు శెంఖేసి రవిందర్, రైతు బంధు అధ్యక్షుడు మేదర బాయిన కుమార్ యాదవ్,అల్లం తిరుపతి, భాస్కర్,రామారావు, సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

మీ బిడ్డ గా ఆశీర్వదించి మళ్ళీ ఒక్క అవకాశం ఇవ్వండి

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 18 కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దు అని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం ప్రజా ఆశీర్వద యాత్ర లో భాగంగా బషీరాబాద్ మండలంలోని కోత్లాపూర్, నంద్యానాయక్ తాండా, దామర్ చెడ్, జమ్ల నాయక్ తాండా, అల్లాపూర్, బషీరాబాద్, పర్వ్ నాయక్ తాండా, కోర్విచేడ్, కొర్విచెడ్ ఘని, మాసన్ పల్లి తదితరుల గ్రామాల్లో ఈ రోజు విస్తృతంగా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదని , పింఛన్లు తగ్గిస్తారు, దళిత బంధు, బీసీ బందు ఉండదని, రైతు బీమా, రైతు బంధు, ధరణి తొలగిస్తారని అన్నారు. కేసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని అన్నారు. స్థానిక వ్యక్తి గా నన్ను గెలిపించాలని కోరారు. మళ్ళీ ఎమ్మెల్యే గా గెలిపిస్తే పూర్తి స్థాయి లో అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజలకు అందుబాటులో ఏళ్ళ వెళ్ళల వుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ ల నుండి చేరిన వ్యక్తులను కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, నాయకులు బాష్కర్, నవల్గా శంకర్ రెడ్డి, సికిందర్ ఖాన్, గాంగ్వార్, రంగా రెడ్డి అశోక్ గౌతం, ఎంపిటిసి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, పాండురంగా రెడ్డి, భన్సిలాల్, వెంకట్ రెడ్డి, హరిసుధన్ రెడ్డి, శంకర్ నాయక్, సర్పంచులు నర్సి రెడ్డి, వీరారెడ్డి తదితులున్నారు.

పెళ్ళికి తన వంతు సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు మహారాజు

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 18బషీరాబాద్ మండలం ఇంద్రానగర్ కాలానికి బీద కుటుంబానికి చెందిన వీరేష్ టైలర్ అనే యువకుని వివాహం సందర్భంగా శనివారం నాడు తాండూర్ మాజీ ఎమ్మెల్లే నారాయణ్ రావు తన అనుచరుడు మాజీ వార్డ్ మెంబెర్ రాము ద్వారా తెలుకొని ఆ యువకుని పెళ్ళికి తన వంతు సహాయంగా రూ 5000 వారి ద్వారా అంద చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రానోజీ, నర్సాప్ప , తదితరులున్నారు.

వికలాంగులకు అండగా మేకల అయ్యప్ప

మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ వికలాంగుల కాలనీ నిరుపేద అయినటువంటి చంద్రమ్మ కుమార్తె స్రవంతి వివాహానికి %దీజీ% కాంట్రాక్టర్ మేకల అయ్యప్ప దృష్టికి డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేష్ తీసుకెళ్లి ఆర్థిక పరిస్థితి తెలియజేయగా,అయ్యప్ప వెంటనే స్పందించి పెద్ద మనసుతో స్రవంతి వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,
మా ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వెంటనే స్పందించినటువంటి మేకల అయ్యప్ప కి రుణపడి ఉంటానని చంద్రమ్మ తెలిపింది..

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది" అనే కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు..

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. జనవాహిని న్యూస్. నంద్యాల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గారి ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యచరణలో భాగంగా నంద్యాల నుండి కానాల వెళ్లే రహదారులు గుంతమయంగా మారడంతో మేము అభివృద్ధి చేసాము అంటూ ప్రగల్భాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ఎక్కడ వేశారో చెప్పాలని, టీడీపి జనసేన నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ మహ్మద్,మండల కన్వీనర్ గురునాధ్ రెడ్డి,ముడియం కొండా రెడ్డి, యం.ఎన్.సి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి,కౌన్సిలర్ నాగార్జున,జనసేన నాయకులు యదవల్లి విశ్వనాధ్,పిడికల సుధాకర్,సందీప్,పిచ్చికే రాజు,ఆకుల మల్లేష్ మరియు వార్డ్ ఇంఛార్జిలు,గ్రామ నాయకులు తెలుగుదేశం,జనసేన కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పి.డి.ఎస్.యు ఉమ్మడి కర్నూలు జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్.ఎండి.రఫీ ఎన్నిక.

– పి.డి.ఎస్.యు కర్నూలు జిల్లా కమిటీ

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. జనవాహిని న్యూస్.
రాష్ట్రంలో నెలకొని ఉన్న విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నవంబర్ 11న, నంద్యాల నగరంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా మహాసభను 6వ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నూతన కమిటీకి అధ్యక్షులుగా ఎస్.ఎండి.రఫీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి.రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రైవేటు కార్పొరేటీకరణ గా మార్చివేసిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యను కాషాయీకరణ వైపు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 30 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే భర్తీ చేయటం లేదని తెలియజేశారు. అమ్మ ఒడి జగనన్న విద్య దీవెన జగనన్న వసతి దీవెన లకు వివిధ రకాల ఆంక్షలు పెట్టి విద్యార్థులకు ఆ పథకాలను దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ కళాశాలలో వందలాది లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయటం లేదని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఉందని అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులుగా ఎస్.ఎండి.రఫీ ను ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, పి.డి.ఎస్.యు జిల్లా, రాష్ట్ర కమిటీలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం

పోరాటాలు నిర్వహిస్తామని, శాస్త్రీయ విద్యాసాధనకై ఉద్యమిస్తామని తెలియజేశారు.

నంద్యాల జిల్లాలో ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన..

– పాణ్యం మండలం సుగాలిమిట్ట తండాలో గిరిజనులతో ముఖాముఖి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. జనవాహిని న్యూస్.పాణ్యం మండలం సుగాలి మెట్ట తండాకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు, ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పర్యటించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పేర్కొన్నారు.
శనివారం సుగాలి మెట్ట తండాలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి హుస్సేనయ్య తో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, సుగాలిమిట్ట సర్పంచ్ చంద్ర నాయక్, గిరిజన సంఘం నాయకుడు తిరుపాల్ నాయక్ లు కలిసి స్థల ప్రాంగణాన్ని పరిశీలించారు. రేపు జరగబోయే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి స్వీకారం చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా నంద్యాల జిల్లాకు చైర్మన్ వస్తున్నట్లు తెలిపారు. నంద్యాల సిరివెళ్ల మండలం పర్యటన ముగించుకొని పాణ్యం లో గురుకుల రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్లో(హెచ్.సి.ఆర్.ఎస్) సందర్శించి విద్యార్థులతో కలిసి సమావేశమవుతారు. విద్యార్థుల స్థితిగతులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం

పాణ్యం మండలం సుగాలిమిట్ట గ్రామాని సందర్శించి ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి అక్కడున్న గిరిజన సంఘ నాయకుల ద్వారా వినతి పత్రాలను స్వీకరిస్తారు. సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.
ఎస్టి కమిషన్ పర్యటనను ప్రతి ఒక్క గిరిజనులు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను వినతి పత్రాల ద్వారా షెడ్యూల్ ప్రోగ్రాం ప్రాంతాల్లో గిరిజనులు ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసుకోవాల్సిందిగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు తెలియజేశారు. భారీ ఎత్తున గిరిజనులు చేరుకొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఆర్టి మధు నాయక్, వాలంటరీ రవి నాయక్, వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ, ట్రైబల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18(జనవాహిని న్యూస్):ఈ రోజు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమం లో అసెంబ్లీ ఎన్నికల పోలీస్ అబ్జార్వర్ అయినా డిఐజి ఠాగూర్ తాప కూడా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఠాగూర్ తాప మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరలో ఉన్నందున పోలీస్ అధికారులు అందరూ కష్టపడి పని చేసి ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరిగే విధంగా చూడాలి, ఎంసీసీ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు పాటిస్తూ ఎంసీసీ నిబంధనలు పాటించని వారి పట్ల చర్యలు తీసుకోవాలి, సి–విజిల్ లో వచ్చె పిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి, సారి అయినా ఆధారాలు లేకుండా తరలిస్తున్నా డబ్బులను సిజ్ చేయాలి, ప్రతి ఒక్కరు కలసి పని చేసి ప్రశాంతమైన వాతావరణం లో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా చూడాలని, ఇతర రాష్ట్రాల నుండి కుడా మరిన్ని పోలీస్ బలగలు ఎన్నికల గురించి రావడం జరుగుతుంది అని డిజిపి తెలిపినారు.
ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో పోలీస్ అధికారులు చేయాల్సిన, చేయకూడని పనులు గురించి, జిల్లాలోని ప్రతి ఒక్క పోలీస్ అధికారి నిబద్ధతా తో పని చేసి జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకోని రావాలని, పోలీస్ స్టేషన్ పరిధిలలో బ్యాండోవర్, అర్మ్స్ డిపాజిట్, ఎన్ ఈ డబ్ల్యూ ఎస్ వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలలో సీసీటీవీ లు ఏర్పాటు చేసి కామాండ్ %ఉ% కంట్రోల్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరు పోలింగ్ స్టేషన్ లు, రూట్ మొబైల్ లు, సున్నితమైన గ్రామాలు, ప్రతి విషయం పట్ల అవగాహన కల్గి ఉండాలని ఎస్పీ తెలిపినారు. మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చె పోలీస్ సిబ్బందికి సదుపాయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తూ వారితో సమన్వయం తో కలసి పని చేయాలని ఎస్పీ తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో తాండూర్ డి.ఎస్.పి శేఖర్ గౌడ్ పరిగి డి.ఎస్.పి కరుణసాగర్ రెడ్డి , వికారాబాద్ డి.ఎస్.పి నర్సింహులు , జిల్లా వర్టికల్ మానిటరింగ్ డి.ఎస్.పి జానయ్య

, ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

కర్నూల్ అటవీ క్షేత్ర అధికారి సూర్య చంద్ర రాజుకు, డోన్ సబ్ డివిజన్ అటవీ అధికారిగా పదోన్నతి..!

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 18. జనవాహిని న్యూస్.
కర్నూల్ అటవీ క్షేత్ర అధికారి సూర్య చంద్ర రాజు, డోన్ సబ్ డివిజన్ అటవీ అధికారిగా పదోన్నతి పొందడమైనది, ఇందులో భాగంగా నంద్యాల ఫీల్డ్ డైరెక్టర్ బి.ఎన్.ఎన్ మూర్తి ఐఎఫ్ఎస్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టడమైనది.

ఓటర్ స్లిప్పు ప్రతి వ్యక్తికి అందేలా చూడాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (జనవాహిని న్యూస్):ఓటర్ స్లిప్ ప్రతి ఓటర్ కు అందేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణ రెడ్డి బిఎల్ఓ లకు సూచించారు.ఈ నెల 30 న నిర్వహించే సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గం దన్నారం, పులుసుమామిడి, సిద్దులూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ స్లిప్పుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలో ఓటర్ స్లిప్పులతోపాటు ఓటర్ గైడ్, సి–విజిల్ కరపత్రాలను తప్పనిసరిగా అందించాలని బిఎల్ఓ లకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ముందు ఓటర్ స్లిప్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకువెల్లాలని ఓటర్ల తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్పులు అందలేదు అనే ఫిర్యాదు రాకుండా జాగ్రత్తతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్ , ఫ్యాన్ , టాయిలెట్స్ తో పాటు నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టర్ పోలింగ్ కేంద్రాల సందర్శనలో డిప్యూటీ తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, సెక్టోరల్ అధికారి అర్చన, బిఎల్ఓ లు ఉన్నారు.

బిఎల్ఓ ల ద్వారా ఓటురు సమాచార స్లిప్పుల పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (జనవాహిని న్యూస్):శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు, ప్రతి గ్రామంలో బిఎల్ఓ ల ద్వారా ఓటరు సమాచార స్లిప్పులను అందజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి శనివారం తెలియజేశారు.బిఎల్ఓ లు ఇంటింటికి తిరుగుతూ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పులను అందిస్తారన్నారు. స్లిప్పుల పంపిణీ వేగవంతంగా చేపట్టి ఈనెల 22 వరకు పూర్తి చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈపిక్ కార్డుతో పాటు 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి గుర్తింపుగా పోలింగ్ కేంద్రంలో చూపించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఈనెల 30న నిర్వహించే ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈరోజు జిల్లా కలెక్టర్ కు ఓటర్ స్లిప్పును బిఎల్ఓ ద్వారా అందించడం జరిగినది.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు

- కాలేశ్వరం ప్రాజెక్టులో అంతులేని అవినీతి
-తెలంగాణలో ఆరు గ్యారంటీ స్కీములు అమలు చేస్తాం
-ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ షామా మొహీమద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (జనవాహిని న్యూస్): కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని ఏఐసిసి జాతీయ అధికార వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులు షామా మొహమ్మది అన్నారు వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పోటీ చేస్తున్న వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పేట మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు కర్ణాటక రాష్ట్రంతో సహా ఇప్పుడు అధికారంలో ఉన్న అన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్సీ కవిత తమతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పర్యటిస్తే సంక్షేమ పథకాల అమలు తీరును వివరించి నిరూపిస్తామని అన్నారు దమ్ముంటే ఎమ్మెల్సీ కవిత సంక్షేమ పథకాల పరిశీలనకై కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు రావాలని డిమాండ్ చేశారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమ కోసం మేనిఫెస్టోలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల హామీలు నెరవేరుస్తామని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమ పట్ల చిత్తశుద్ధి లేదని సంక్షేమ పథకాల్లో కాలేశ్వరం ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినట్లు ఇంజనీరింగ్ కేంద్ర కమిటీ సూచించిందని అన్నారు వికారాబాద్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు ఖాయమని అన్నారు తాము పర్యటించిన ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని వారి మెజార్టీతో తమ అభ్యర్థి గెలుపొందారని అన్నారు గతంలో ఏమి జరిగిందో తెలియదు కానీ తనను రెండుసార్లు ఓడించారని ఇప్పుడు దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటూ వికారాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు రెండు ఎకరాల పొలం లేని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు 300 ఎకరాల పొలం ఎక్కడి నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు భూ కబ్జాలు సెటిల్మెంట్లు సంక్షేమ పథకాల్లో అవినీతికి పాల్పడే ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు మోమిన్ పేట మండలంలోని పాత కోల్కుండా కొత్త కోల్కుండా మేక వనం పల్లి బూరుగుపల్లి రాళ్ల గుడుపల్లి కాస్లాబాద్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్వోత్తమ్ రెడ్డి మండల పార్టీ

అధ్యక్షుడు శంకర్ యాదవ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు మహేందర్ రెడ్డి సుభాష్ గౌడ్ వెంకటేశం మానేయ్య ఒగ్గు మల్లయ్య సురేష్ సంజీవరెడ్డి ప్రభాకర్ అశోక్ తదితరులు పాల్గొన్నార

అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ : తుమ్మల

ఖమ్మం జిల్లా,నవంబర్18 జల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడుతూ..“చారిత్రక ఘట్టం సత్తుపల్లితో మొదలవుతుంది. సొంతంగా ఖర్చు పెట్టి అభ్యర్థులను గెలిపించే ఓటర్లు ఉన్న ఏకైక నియోజకవర్గం సత్తుపల్లి మాత్రమే. నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే. అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ జరుగుతుంది. ప్రజల కోసం చిత్తశుద్ధితో యజ్ఞంలా రాజకీయం చేశా. సీతారామ ఇస్తానంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరాను. నా చిన్నప్పుడే దివంగత నేత నందమూరి తారక రామారావు నాకు మంత్రి పదవి ఇచ్చారు. నాకు మంత్రి పదవి అవసరం లేదు.. మంత్రి పదవి కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు.

ముఖ్య మంత్రులు ఉన్న నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నెంబర్ వన్. 80, 90 ఏళ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసేందుకు వస్తున్నారు. సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిస్తే మేం గెలిచినంత సంతోష పడతాం

. ప్రజల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు. పది రోజులు మీరు కష్టపడాలి.. ఆ తర్వాత మేం కష్టపడతాం. ప్రజా అభిమానంతో 40 ఏళ్లుగా ప్రజల ముందు ఉంటున్నాను. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుంది. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాం” అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

కార్టూన్ పోస్ట్ చేసిన పవన్ కళ్యాణ్

అమరావతి,నవంబర్18 గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్టూన్‌ను ఎక్స్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోస్టు చేశారు. ఏపీలో అధ్వానంగా ఉన్న రోడ్లపై తెలుగుదేశం – జనసేన పార్టీలు రెండు కలిసి 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఓ కార్టూన్‌ను పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. బస్సు, ఇతర వాహనదారులు గుంతల్లో పడి పైకి ఎగురుతున్నట్లుగా వ్యంగ్యంగా ఈ చిత్రం ఉంది. జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలారా గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకు ఈ పాట్లు అని ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.

ఎన్నికల వేళ తనిఖీలు ముమ్మరం

హైదరాబాద్ శివార్లలో 6కోట్ల నగదు పట్టివేత

హైదరాబాద్,నవంబర్18 ఎన్నికల వేళ తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడుతోంది. నగర శివార్లలో చేపట్టిన తనిఖీల్లో పెద్ద ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ ప్రకియలో భాగంగా పోలీసులు నగరంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా నగదును పట్టుకున్నారు. సుమారు 6.5 కోట్లు

నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బండ్లగూడ అప్పా జంక్షన్ వద్ద అధికారులు డబ్బులు పట్టుకున్నారు. ఆరు కార్లలో డబ్బులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఖమ్మం జిల్లాకు చెందిన నేతకు సంబంధించిన నగదుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈక్రమంలో తెలంగాణ ఎన్నికల వేళ భారీగా నగదు పట్టుబడుతోంది. ముమ్మర తనిఖీలు నిర్వహిస్తోన్న పోలీసులు సరైన పత్రాలు లేకుండా సొమ్ము తరలిస్తే సీజ్ చేస్తున్నారు. తాజాగా, హైదరాబాద్ ఓఆర్ఆర్ అప్పా కూడలి వద్ద నిర్వహించిన సోదాల్లో 6 కార్లలో రూ.6 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపించకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ నేతదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు, విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్న అధికార, ప్రతిపక్ష నేతల వాహనాలను సైతం చెక్ చేస్తున్నారు. కేంద్ర బలగాల సమన్వయంతో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తూ సరైన పత్రాలు లేని నగదు, బంగారం సీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ రూ.500 కోట్లకు పైగా విలువైన నగదు, బంగారం సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ఉగ్రవాదం

నేరాల్లో రాజస్థాన్?కు అగ్రస్థానం - ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు

భరత్‌పుర్,నవంబర్18 కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఉంటుందో అక్కడ.. ఉగ్రవాదం, మహిళలపై దౌర్జన్యాలు, పేట్రేగిపోతాయని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాజస్థాన్‌లోని భరత్‌పుర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. బుజ్జగింపు విధానాలతో కాంగ్రెస్ పార్టీ.. సంఘ వ్యతిరేక శక్తులను పెంచిపోషించి రాజస్థాన్‌ను నేరాలు, అల్లర్లలో దేశంలోనే అగ్రస్థానానికి పంపిందని ఆరోపించారు. మహిళలు తప్పుడు అత్యాచారం కేసులు పెడతారని సీఎం అశోక్ గహ్లోత్? అన్నారనీ.. అలాంటి వారు మహిళలను కాపాడతారా అని మోదీ ప్రశ్నించారు. రాజస్థాన్ అంటే పురుషుల భూమి కాబట్టి అత్యాచారాలు తప్పక జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ప్రధాని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతీ పండగ సమయంలో అల్లర్లు, రాళ్ల దాడులు జరుగుతున్నాయని మోదీ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, మహిళలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించడం.. “మోదీ ఇచ్చే గ్యారెంటీల”ని ప్రధాని స్పష్టం చేశారు. మహిళల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేసిందని.. ఇటువంటి కారణాల వల్లే సీఎం అశోక్ గహ్లోత్‌కు ఓట్లు పడవని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 'మాంత్రికుడి (సీఎం గహ్లోత్)'కి ఓట్లు వేయొద్దని ప్రజలు నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు. దీంతో డిసెంబరు 3న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని అన్నారు. రాళ్లదాడులు, కర్ఫ్యూలు రాజస్థాన్‌లో నిత్యకృత్యంగా మారాయి. కాంగ్రెస్ ఎక్కెడెక్కడ గెలుపొందుతుందో అక్కడక్కడ ఉగ్రవాదులు, నేరగాళ్లు ఉంటారు. కాంగ్రెస్‌కు బుజ్జగింపులే సర్వస్వం. దాని కోసం ఎంతకైనా దిగజారుతుంది. ఒకవైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోంది. మరోవైపు గత ఐదేళ్లలో రాజస్థాన్.. అవినీతి, అల్లర్లు, నేరాల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు విధానాలతో నేరస్థులకు స్వేచ్ఛనిస్తోంది. ఇందుకోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేందుకూ వెనుకాడదని అన్నారు. కాంగ్రెస్? అధికారంలో ఉన్న చోట అవినీతి, దోపిడీ.. బీజేపీ పాలనలో అభివృద్ధి జరుగుతోందన్నారు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా. రాజస్థాన్?లోని జోధ్?పుర్?లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న నడ్డా.. కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు. రాజస్థాన్?ను అవినీతి, మహిళలపై వేధింపులలో అగ్రస్థానంలో నిలబెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలు, రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు. గహ్లోత్? ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించకుండా.. ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకునే పనిలోనే పడ్డారని తెలిపారు.

పది బిల్లులను తమిళనాడు అసెంబ్లీ మరోసారి ఆమోదం

తమిళనాడు,నవంబర్18 గవర్నర్? వెనక్కి పంపిన బిల్లులపై కీలక నిర్ణయం తీసుకుంది తమిళనాడు ప్రభుత్వం. వెనక్కి పంపిన పది బిల్లులను తమిళనాడు శాసనసభ శనివారం మళ్లీ ఆమోదించి.. తిరిగి గవర్నర్ వద్దకు పంపించింది. బిల్లుల ఆమోదం విషయంలో గవర్నర్? ఆర్?ఎన్? రవి డ్రామాలు ఆడుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శించారు. సుప్రీం కోర్టు జోక్యంతో రవి వెనక్కి పంపిన పది బిల్లులను తమిళనాడు శాసనసభ శనివారం మళ్లీ ఆమోదించింది.

ఓట్లు మావి సీట్లు మీకా

-ముదిరాజ్ ల్లో చైతన్యం పెరగాలి
- రాజకీయాంగ ముదిరాజ్ లు రానించాలి
-ఏ రాజకీయ నాయకుడికి మద్దతివొద్దు!
- బీఎస్పీ అభ్యర్థి ముదిరాజ్ బిడ్డనే గెలిపించుకుందాం
-తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్
ముదిరాజ్, ముదిరాజ్

తాండూర్ నవంబర్ 18 ప్రజా జ్యోతి :- తాండూర్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోటీలో ఉన్న అగ్రకుల నాయకులకు ముదిరాజ్ లు ప్రచారం చెయ్యొద్దని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శివ కుమార్ లు పిలుపునిచ్చారు.

తాండూర్ నియోజకవర్గ ముదిరాజ్ లు అంత ఏకమై ఏ పార్టీకి కూడ ఓటు వేయకుండా మన ముదిరాజ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ లను అవమాన పరిచి ఒక్క బి .ఫారం కూడ ఇవ్వని రాజకీయ పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలి? ఓటు వేయమని ఎందుకు ప్రచారం చెయ్యాలి? ఎవరి ప్రయోజనాల కోసం ఓటు వెయ్యాలి అంటూ ప్రశ్నించారు ?

ముదిరాజ్ ల ఓట్లను తీసుకెళ్ళి దొరల కాళ్ళ దగ్గర పెట్టటానికి, ప్రచారం చేస్తున్న దొంగ నాయకులకు ఎదురుదాడి తప్పదని హెచ్చరించారు. ముదిరాజ్ తల్లి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, జాతి ప్రయోజనాలే ముఖ్యమని, ముదిరాజ్ యువత రాజకీయ ప్రవేశం చేయాలని, మన వాటా మనం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో జగన్ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్, బాల్ రాజు ముదిరాజ్, కనకయ్య ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమానికే కులగణన

విజయవాడ,నవంబర్18: ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని అన్ని నిరుపేద కులాల వారికి అందించడమే కులగణన ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ అన్నారు.జిల్లాలో కులగణన నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర, స్వమిత్వ తదితర అంశాలపై శనివారం జాయింట్ కలెక్టర్ డా. సంపత్ కుమార్ ఆయన కార్యాలయం నుండి యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నిరుపేద వర్గాలకు సామాజిక న్యాయం అందించాలన్నదే కులగణన ప్రధాన లక్ష్యమన్నారు. ఈనెల 27వ తేదీ నుండి వారం రోజుల పాటు కులగణన సర్వే చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 22, 23 తేదిలలో మండల స్థాయిలోను, 24,25 తేదీలలో సచివాలయ స్థాయిలోను శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం చేపడుతున్న కుల గణన సర్వే లో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ సర్వే తోడ్పడుతుందన్నారు. కుల గణన సర్వే గ్రామ/వార్డ్ సచివాలయాలు పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, కుటుంబ సభ్యుల విద్య, ఆర్థిక, సామజిక, కులం, ఉపకులం కులగణన వివరాల ప్రత్యేక యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల దుస్థితిపై ఆందోళన

ఉమ్మడిగా పోరాటంలోకి టిడిపి,జనసేన

పులచోట్ల కార్యకర్ల నిరసనలు

విజయవాడ,నవంబర్18 ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించిన తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ.. కలిసి కార్యాచరణ రూపొందించుకున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ప్రారంభించాయి. అందులో భాగంగా టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి పోరాట కార్యాచరణలో భాగంగా శని, ఆదివారం రోడ్ల పరిస్థితిపై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు ప్రారంభించాయి. రెండ్రోజులపాటు ఆందోళన చేపట్టాలని నిర్ణయించాయి.. ఇందులో భాగంగా ధ్వంసమైన రోడ్ల వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించడం, అధికారులకు రోడ్ల దుస్థితిపై వినతి పత్రాలు అందించడం చేస్తున్నాయి. పలుచోట్ల టీడీపీ

, జనేసన నేతలు కలిసి ఆందోళనలు చేశారు. ప్రజా సమస్యలపై ఉమ్మడిగా కదిలితే ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని ఈ ఆలోచన చేశామని, వరుస క్రమంలో వివిధ సమస్యలపై ఆందోళనలు చేపడతామని ఆయా పార్టీల వర్గాలు తెలిపాయి. గుంతలు పడ్డ రోడ్లు.. ప్రభుత్వ నిర్లక్ష్యం.. ప్రజలు పడుతోన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ సోషల్ మీడియా క్యాంపెయిన్ కూడా చేయాలని నిర్ణయించారు.. హ్యాష్ ట్యాగులతో సోషల్ మీడియా వేదికగా టీడీపీ ? జనసేన ప్రచారం చేస్తున్నారు. రెండు పార్టీల శ్రేణులు ఐకమత్యంతో కలిసి పనిచేసేలా ఉమ్మడి ఆందోళనలకు నాయకత్వాలు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. . కాగా, ఇప్పటికే రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశాలతో పాటు.. నియోజకవర్గాల స్థాయిలోనూ టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడి సమావేశాలు నిర్వహించి ప్రజాపోరాటాలపై నిర్ణయం తీసుకుంది.

ఎన్నికల ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యం..

అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్న చేస్తున్న ఎన్నికల కమిషన్

పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సర్వం సిద్ధం

హైదరాబాద్,నవంబర్18 రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లను చేస్తుంది. ఎన్నికల ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా.. ఓటర్లకు మరిన్ని సదుపాయాలను కల్పిస్తుంది. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఈవీఎం కేటాయింపు వంటి పనుల్లో నిమగ్నమైంది. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కోసం వచ్చిన దరఖాస్తుల్లో సగం మాత్రమే ఆమోదం అయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 28,057 మందికి అనుమతించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 80 ఏళ్లు దాటిన వృద్ధులతో పాటు గుర్తింపు పొందిన జర్నలిస్టులు, ఎన్నికల విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, దివ్యాంగులు తదితరులకు కలిపి మొత్తం 13 విభాగాల వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఈసీ కల్పించింది. 44,097 మంది 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ వాటిని పరిశీలించి 28,057 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో అత్యధికంగా సిద్ధిపేటలో 752 మంది ఉండగా, 36 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 లోపు మంది ఉన్నారు. నవంబర్ 30న పోలింగ్ ఉండటంతో అంతకు ముందుగానే వీరు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియటం.. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ఖరారు కావడంతో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఫారం 7ఏలు సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఈఓ సత్యవాణి తెలిపారు. అందుకు అనుగుణంగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వారి కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేస్తున్నామని వివరించారు.

సంపాదకీయం

తెలంగాణలో దొరహంకారంపై చర్చ !

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరవాత....తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలన తరవాత మూడోమారు వస్తున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ఇప్పుడు అనేక అంశాలు ప్రచారంలో చర్చకు వస్తున్నాయి. అనేకానేక హామీలు..చేసిన అభివృద్ధి.. బంగారు తెలంగాణ, ధరణి, కరెంట్ ఇలా ప్రచారంలో ఈ అంశాలు ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది పక్కన పెడితే.. ఇవే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశాలుగా మారాయి. కెసిఆర్ గడీల పాలన, నిరంకుశ పాలన, అవినీతి, కుటుంబ పాలన అన్నవి ఇప్పుడు ప్రధాన ప్రచారాంశాలుగా తెలంగాణ ఎన్నికల సమరంలో శరాల్లా దూసుకు వస్తున్నాయి. ఈ అంశాలపైనే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తెలంగాణ రక్తంలో ఆత్మాభిమానం అన్నది చాలా ఎక్కువపాళ్లు ఉంటుంది. దేన్నయినా సహిస్తారు కానీ.. ఆత్మాభిమానం దెబ్బతింటే సహించరు. తెలంగాణ ఉద్యమానికి అదే పునాది. అదే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశంగా మారుతోంది. ఆత్మగౌరవ నినాదం ప్రధానంగా ముందుకు వస్తోంది. కెసిఆర్ ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ప్రజల్లో ఆత్మాభిమానం అన్నది చర్చగా మారింది. కుటుంబ పాలన, అహంకారం అన్నవి ప్రజల్లో చర్చగా మారాయి. కెసిఆర్ చేస్తున్న సంక్షేమపథకాలు ఆయన ఇంట్లోనుంచి డబ్బు ఖర్చు పెట్టి చేస్తున్నవి కాదు. దీనికితోడు అప్పులు తెచ్చి అభివృద్ధి పేరుతో దుబారా చేస్తున్నారు. కాళేశ్వరం లక్ష్యం నెరవేరలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే నిరుద్యోగుల సమస్య తీవ్రంగా ఉంది. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కష్టాలు తీరకపోగా మరింత పెరిగినాయి. యువతకు ఉపాధి దొరకడం కష్టంగా మారింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్య నిర్లక్ష్యానికి గురికావడంతో స్కూళ్లు మూతపడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే మూతపడేశారు. విశ్వవిద్యాలయాలకు నిధులు లేవు. చదువు చెప్పే ఆచార్యులు లేరు. సర్కారు ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నది. ప్రభుత్వ వైద్యం కూడా అధ్వానంగా మారి ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ విపరీతంగా పెరిగింది. ప్రైవేట్ స్కూళ్లు కావచ్చు.. ఆస్పత్రులు కావచ్చు ..వాటి మీద సర్కారు నియంత్రణ లేదు. చెరువుల ఆక్రమణలు పెరిగాయి. మిషన్ కాకతీయ పేరు చెప్పి కోట్లు వృధా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఛోటా మోటా లీడర్ల భూ ఆక్రమణలు, దందాలకు అంతే లేకుండా పోయింది. మిషన్ కాకతీయ అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఆదాయ వనరుగా మారగా భూకబ్జాలకు దగ్గర దారిగా మారింది. రియల్ ఎస్టేట్ మీద ప్రభుత్వ పెద్దల దృష్టి ఉండడంతో సామాన్యుల భూములు చేతులు మారుతున్నాయి. భూమిలేని పేదల సంఖ్య రాష్ట్రంలో పెరుగుతున్నది. భూమిని నమ్ముకున్న వారిని మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం ఉమ్మడి ఆస్తులుగా భావించే భూములను ప్రైవేటు పరం చేస్తున్నది. మైనింగ్ పేరిట గుట్టలు నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఉపాధి లేకపోవడంతో ముఖ్యంగా పట్టణాలకు వలసలు పెరిగాయి. ఇస్తాంబుల్, దుల్లాస్ చేస్తానంటూ ఆర్భాటాలు ప్రకటించిన కెసిఆర్ వాటి మాట ఎత్తడం లేదు. బంగారు తెలంగాణ కేవలం నినాదంగానే మిగిలింది. ప్రభుత్వ పెద్దలు ఈ నినాదం చేస్తున్నపుడల్లా, సామాన్యులు ముక్కుమీద వేసేలసుకుని చూస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో మెరుగైన పాలన ఉంటుందని ప్రజలు ఆశించారు. అయినా నిరంతరం మభ్య పెట్టడమే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప మార్పు కానరావడం లేదు. సరికదా కాంగ్రెస్ వస్తే అంతా ఆగం అవుతుందని కెసిఆర్ కుటుంబ ప్రచారంలో దుష్ప్రచారం చేస్తోంది. ప్రభుత్వ పనితీరు మెరుగుపరచడంలో, అవినీతికి దూరంగా ఉండడంలో కెసిఆర్ నాయకత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం విపరీతంగా ఉంది. ఏటా దాదాపు 3 శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. అయినా కూడా ఉద్యోగాల భర్తీ జరగలేదు. కానీ లక్షన్నర ఉద్యోగాల భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. ఇలా కూడా గోబెల్స్ ప్రచారం చేయడం నిరుద్యోగ యువత జీర్ణించుకోలేక పోతున్నది. ఇకపోతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహారంలో డొంకతిరుగుడు సమాధానాలతో నిరుద్యోగులను నిండా ముంచారు. జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు పెరిగినా..ఒక సాధారణ పౌరుడికి కావాల్సిన సేవలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. క్షేత్రస్థాయిలో గతంలో ఎప్పుడూ లేనంతగా అవినీతి పెరిగింది. లంచం లేనిదే ఏ పనీ కావడం లేదు. ధరణి పేరుతో ఇప్పుడు రైతులు జిల్లాలు లేదా రాజధానికి రావాల్సి వస్తున్నది. క్షేత్రస్థాయిలో పనిచేసేవారు లేరు, కనీసం చెప్పేవారు లేరు. తెలంగాణలో కొత్తగా 60 దాక మండలాలు ఏర్పడ్డాయి. మొత్తానికి ఇప్పుడు 620 వరకు ఉన్నాయి. కానీ, మండల ఆఫీసులకు భవనాలు లేవు. ఆఫీసులు ఉన్నా ఉద్యోగులు లేరు. ఉద్యోగులు ఉన్నా వారికి తగిన పని లేదు. పథకాల అమలు ఎమ్మెల్యేలే నిర్ణయిస్తుంటే ఇక ఉద్యోగులు చేసేది ఏమీ ఉండదు. కొత్తగా జిల్లాలు ఏర్పాటు అయినా జిల్లా స్థాయి అధికారులు అన్ని శాఖలలో లేరు. ప్రజలతో నేరుగా పని చేయాల్సిన రెవెన్యూ, వ్యవసాయం, విద్య, వైద్య శాఖల పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఇదివరకు జిల్లా కలెక్టరు కేంద్రంగా ప్రభుత్వ పాలన ప్రజలకు అందుబాటులో ఉండేది. సామాన్యులకు ప్రభుత్వ ఆఫీసులు దూరం అయినాయి. పాలనలో పారదర్శకత లోపించింది. పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో అనుసరించిన విధానాలు కూడా పారదర్శకం గా లేవు. ప్రజలకు దూరంగా తెలంగాణ ప్రభుత్వ పాలన ఉండడం అన్నది గతంలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాలన అందిస్తే ఇవన్నీ చర్చకు వచ్చేవి కావు. అందుకే కెసిఆర్ ఏం చేశారన్నదానికన్నా.. కెసిఆర్ పాలనలో అవినీతి, అహంకార పూరిత నిర్ణయాలే ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. వీటినే కాంగ్రెస్ తమకు అనుకూలంగా మార్చుకుని ప్రచారంలో దూసుకుని పోతోంది.అయితే ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది 30న జరిగే ఎన్నికల తరవాత వచ్చే ఫలితాలను బట్టి తెలుసుకోవచ్చు.



ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

మేనిఫెస్టోతో అన్ని వర్గాలను ఆకట్టుకునే యత్నం

ప్రచార బాధ్యతలను భుజానపై వేసుకున్న రేవంత్

హైదరాబాద్,నవంబర్18: కాంగ్రెస్ ప్రమాణస్వీకర ముహూర్తం కూడా పెట్టేసింది. మేనిఫెస్టోలో ఆకర్షణీయమైన పథకాలు ప్రకటించారు. ముందుగా ప్రకటించిన 6 గ్యారెంటీలు సహా మొత్తం 36 అంశాలను ఇందులో పొందుపర్చారు. ప్రధానంగా విద్య, వైద్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, వ్యవసాయం, విద్యుత్, రిజర్వేషన్లు, పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన హామీలను మేనిఫెస్టోలో చేర్చారు. పేదల కష్టాలను అర్థం చేసుకున్నామని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించినట్లు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. అటు, అధికార బీఆర్ఎస్ సైతం అన్ని వర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టోలో హామీలను పొందు పరిచింది. పలు పథకాలతో ప్రజలను ఆకట్టుకునేలా మేనిఫెస్టోలో హామీలు చేర్చారు. ఇందులో ఉన్న అంశాలన్నీ ప్రజలందరినీ ఆకట్టుకునేలా చేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. అభ్యర్థులంతా ఎవరి నియోజకవర్గాల్లో వాళ్లు ప్రచారం చేసేసుకుంటున్నారు. లీడర్లంతా వారి వారి నియోజకవర్గాల్లోనే మోహరించారు. అయితే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాత్రం అభ్యర్థులందరి ప్రచార సరళిని చూసుకుంటూనే..వారికి సూచనలు ఇస్తూనే..ప్రచారంలో రాకెట్లఆ దూసుకు పోతున్నారు. బిఆర్ఎస్ నుంచి కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు, కవితలు ఉంటే..కాంగ్రెస్ నుంచి రాష్ట్రంలో రేవంత్ ఒక్కడే ఢీకొంటున్నారు. ప్రధాన ప్రచార బాధ్యతను తానే భుజాలపై వేసుకున్నారు. ఆయనొక్కడే సుడిగాలి పర్యటనలు చేస్తూ వివిధ నియోజకవర్గాల్లో అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్నారు. ఆయన బరిలో నిలిచిన కొడంగల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఒకట్రెండు రోజులు ప్రచారం చేసిన రేవంత్.. మిగతా సమయాన్నంతా ఇతర నియోజకవర్గాల్లో ప్రచారానికే వాడుతున్నారు. వారం రోజుల్లోనే దాదాపు 20 సెగ్మెంట్లలో ప్రచారం చేశారు. మరో వైపు మిగతా నియోజకవర్గాల అభ్యర్థులూ తమ నియోజకవర్గాల్లోనూ ప్రచారం చేయాల్సిందిగా రేవంత్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడంతో ప్రచార భారమంతా ఒక్క రేవంత్‌పైనే పడిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీలోని పెద్ద లీడర్లు, తామే సిఎం పదవికి అర్హులమని చుప్పుకుంటున్న వారంతా కేవలం తమ నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి లీడర్లు తమ సొంత నియోజక వర్గాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నామినేషన్ల పక్రియ మొదలైన దగ్గర్నుంచి సొంత నియోజకవర్గాల్లోనే తిరుగుతున్నారు. అనుకూల పవనాలు వీస్తుండడంతో ఈసారి ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ప్రచారంలో తలమునకలయ్యారు. వాళ్లంతా వారి గెలుపు కోసమే శ్రమిస్తుండడంతో మిగతా నియోజక వర్గాల్లో రేవంత్ ఒక్కరే ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక పార్టీ జాతీయ నేతలు రాహుల్, ఖర్గే, ప్రియాంక గాంధీ, చిదంబరం లాంటి నేతలు కూడా అభ్యర్థుల తరఫున వివిధ నియోజకవర్గాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచార కర్తగా మాత్రం రేవంత్ అనే చెప్పాలి. కెసిఆర్‌కు, బిఆర్ఎస్ నేతలకు దిమ్మతిరిగేలా విమర్శలకు ప్రతి విమర్శలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇకపోతే మేనిఫెస్టోలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు కూడా కాంగ్రెస్ పార్టీ వరాల జల్లు కురిపించింది. ఆటో డ్రైవర్లకు ప్రోత్సాహకాలు, ఆర్టీసీ డ్రైవర్లకు హామీలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామనే హామీ సహా, ప్రభుత్వ ఉద్యోగాలకు ఓపీఎస్ అమలు సహా ఉద్యోగాల భర్తీ, టీఎస్ పీఎస్సీ ప్రక్షాళన, ఒకసారి ఫీజు కడితే పోటీ పరీక్షల ఫీజు మినహాయింపు వంటి హామీలను మేనిఫెస్టోలో చేర్చింది. అటు బీఆర్ఎస్ సైతం దళిత బందు కొనసాగింపు, దళితులకు అసైన్డ్ భూముల హక్కులు కల్పించే ప్రయత్నం, అనాథల కోసం ప్రత్యేక పథకం, ముస్లిం బడ్జెట్ పెంపునకు హామీలను తమ మేనిఫెస్టోలో చేర్చారు. ఓ వైపు, గత పదేళ్లలో అమలు చేసిన హామీలు సహా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులకు మేలు చేసేలా కొత్త పథకాలను అమలు చేస్తామని అధికార బీఆర్ఎస్ చెబుతుండగా, విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగం, మహిళలకు మేలు చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ హామీలు తెలంగాణ ప్రజలను ఎంతవరకూ ఆకర్షిస్తాయన్నది చూడాల్సిందే.

పక్కాగా ఎన్నికల నిర్వహణకు కసరత్తు

ముందస్తు ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం -బైండోవర్ కేసులు.. పాత రౌడీల గుర్తింపు

ఆదిలాబాద్,నవంబర్18 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరికొన్ని రోజులు మాత్రమే ఉండడంతో ఉమ్మడి జిల్లాలో బందోబస్తుపై పోలీసులు దృష్టి సారించారు. జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ ఏర్పాట్లో నిమగ్నమయ్యింది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి ఘర్షణలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా ఇప్పటి నుంచి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఆయా కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రత్యేకంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఆయా ప్రాంతాల ప్రజలతో మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా ఘర్షణలు, గొడవలకు దారి తీసే విధంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ఇప్పటి నుంచే ప్రత్యేక నిఘా కొనసాగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆ బాధ్యతను సంబంధిత సీఐ, సెక్టార్ అధికారులకు అప్పగించారు. ఈ కేంద్రాలను డయల్ 100 సిబ్బంది తరచూ సందర్శిస్తూ ముందస్తు సమాచారం సేకరిస్తూ ఘర్షణ, గొడవలు సృష్టించేవారి వివరాలను సేకరించేలా ఆదేశించారు. పోలింగ్ సందర్భంగా గొడవలు, ఘర్షణలకు పాల్పడే వారే జాబితాను తయారు చేయటానికి పోలీసు శాఖ కసరత్తు ప్రారంభించింది. గత ఎన్నికల్లో ఇలాంటి వాటికి పాల్పడిన వారిని గుర్తించి,. వారందరిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఆ బాధ్యతను ఆయా పోలింగ్ కేంద్రాల బాధ్యులుగా ఉన్న పోలీసు అధికారులకు అప్పగించారు. జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఆయా కేంద్రాల్లోని ఓటర్లకు ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడి పోలింగ్ సందర్భంగా ఘర్షణలు, గొడవలకు పాల్పడితే ఎదుర్కొనే పర్యవసనాలను వివరిస్తున్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంపై పూర్తి స్థాయిలో పట్టు పెంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా నిబంధనలు కఠినంగా అమలు చేయాలన్నారు. పోలింగ్‌కు ముందురోజు నుంచి ఫలితాలు వెలువడే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమస్యాత్మక, మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థులపై నిఘా పెంచారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల సమస్యలు సృష్టించే అవకాశమున్న సామాజిక మాధ్యమ సందేశాలు, వీడియోల వైరల్ వంటి ఏ చిన్న విషయమైనా అధికారులకు సమాచారం అందించాలన్నారు.

భారత తొలి మహిళా ప్రధాని ఇందిర

నేడు ఆమె జయంతి సందర్భంగా..

న్యూఢిల్లీ,నవంబర్18:ఇందిరా గాంధీ భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసింది. ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూకి మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసారు.

1964 సంవత్సరంలో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదుర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేసారు. ఇందిరా ప్రియదర్శిని 1917, నవంబర్ 19 తేదీన జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ ల ఏకైక సంతానంగా అలహాబాదులోని ఆనంద్ భవన్ లో జన్మించారు. 1919లో పంజాబ్ లోని వైశాఖీ పండుగ జరుగుతున్న తరుణంలో బ్రిటిష్ వారు జలియన్ వాలా బాగ్‌లో జరిపిన మారణకాండలో కొన్ని వేలమంది బలయ్యారు. ఈ సంఘటన మోతీలాల్ హృదయాన్ని కదిలించి వేసింది. వెంటనే తన వృత్తిని వదిలిపెట్టాడు. తన వద్ద ఉన్న ఖరీదైన విదేశీ వస్తులనన్నింటినీ తగులబెట్టాడు. ఖద్దరు దుస్తులను మాత్రమే ధరించడం మొదలు పెట్టాడు. తన కుమార్తెకు కాన్వెంట్ స్కూలు మానిపిం చాడు. ఇలాంటి తరుణంలో మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ వారి ఇంటికి వచ్చాడు. నెహ్రూతో చాలా సేపు మాట్లాడాడు. ఇందిరకు వారు మాట్లాడుకున్నది ఏమిటో అర్థం కాకపోయినా ఇంటిలో జరిగే మార్పులకు ఒక చిన్ని ప్రేక్షకురాలిగా ఉంది. అది మొదలు వారి ఇల్లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వీరులకు తమ కార్యక్రమాలను రూపొందించుకునే కేంద్రంగా మారింది. ఆమె తల్లి, తండ్రి ఇద్దరూ స్వాంతంత్ర్యం కోసం కదనరంగంలోకి దూకారు. చిన్నారి ఇందిర సైతం తన విదేశీ బొమ్మలను వదిలివేసింది.

ఇప్పటి దాకా భోగ భాగ్యాలకు అలవాటు పడిన నెహ్రూలు కష్టాలను కోరి ఆహ్వానించినా ఆ కష్టాలను ధైర్యంగా ఎదురీది స్వతంత్ర భారత చరిత్రలో వారికి ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు .వారి వంశానికి ఎనలేని కీర్తిని సంపాదించుకున్నారు.

అలా ఇందిర తన తండ్రి రాజకియ వారసత్వాన్ని పుణికి పు÷–చుకుని ప్రధాని స్థాయికి ఎదిగారు.

కంటోన్మెంట్‌లో రసవత్తర పోటీ

గద్దర్ తనయ వెన్నెల రాకతో మారిన సీన్

హైదరాబాద్,నవంబర్18 సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. కారణం ఇక్కడి న ఉంచి గద్దర్ కుమార్తె కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉండడమే. మరోవైపు దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు కూడా బరిలో ఉన్నారు. దీనికితోడు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో అన్నిపార్టీలు విజయంపై దృష్టి పెట్టాయి. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్యనందిత, కాంగ్రెస్ నుంచి ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల పోటీలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరిన శ్రీగణేశ్ ఆ పార్టీ నుంచి బరిలో నిలిచారు. అయితే.. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే తీవ్ర పోటీ ఉంటుందనే చర్చ జరుగుతోంది. ప్రధాన పార్టీల నుంచి ఇద్దరు మహిళలు పోటీ పడుతుండగా రాజకీయంగా ఆసక్తి నెలకొంది. బొల్లారం, తిరుమలగిరి, కార్ఖానా, రసూల్‌పురా, బాలంరాయి వంటి ప్రాంతాల్లో ఎస్సీ ఓట్లు దాదాపు 40 వేల వరకు ఉంటాయి. మైనారిటీ ఓటర్లు దాదాపు 20 నుంచి 25 వేల వరకు ఉంటారు. సంపన్నవర్గాలు, వ్యాపారవర్గాలు కీలకంగా ఉన్నారు. అంతేకాకుండా ఆర్మీలో పని చేసే వారి ఓటర్లు కూడా కీలకమే. ఆయా వర్గాల ఓట్లను దక్కించుకునే అభ్యర్థి గెలుపు ఖాయం అవుతుంది. ప్రజా గాయకుడు దివంగత గద్దర్ కూతురు వెన్నెలకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చి బరిలో నిలపడంతో ఇప్పుడు ఇక్కడ ప్రాధాన్యం ఏర్పడింది. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలో ఉన్నా ఈ ఎన్నికల్లో ఇద్దరు మహిళా అభ్యర్థులపైనే ప్రధాన పోటీ నెలకొంది

. తన తండ్రి సాయన్నకు కంటోన్మెంట్ సెగ్మెంట్‌లో ఉన్న మంచిపేరు, ఆయనపై ఉన్న సానుభూతి తనను గెలిపిస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత భావిస్తున్నారు. సాయన్నపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రాకపోవడంతో పాటు స్థానికులు సదాభిప్రాయంతోనే ఉన్నారు.

ఆయన ఆకస్మిక మృతి కారణంగా సెంటిమెంట్‌తో కూతురు లాస్యనందితను గెలిపిస్తారనే నమ్మకం ఉంది. ఇటీవల చనిపోయిన ప్రజా గాయకుడు గద్దర్ కూతురు వెన్నెల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

యూపీఐ యూజర్లకు షాక్..

GPay, Paytm, PhonePe సంచన నిర్ణయం..

ప్రస్తుతం దేశంలో ప్రజలు భౌతిక నగదు వినియోగాన్ని భారీ స్థాయిలో తగ్గించేశారు. చిన్న మ్నెత్తాల్లో చెల్లింపులు చేయాలన్నా ప్రజలు ఎక్కువగా డిజిటల్ పేమెంట్స్ వైపు చూస్తున్నారు. ఈ క్రమంలోనే వీటికి సంబంధించిన ముఖ్యమైన హెచ్చరిక వెలువడింది. దేశంలో యూపీఐ చెల్లింపుల వ్యవస్థను నిర్వహిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. యూపీఐ చెల్లింపు సేవలను అందిస్తున్న %+శీశీస్త్రశ్రీవ,్రాఖఎ,్రాఖఎ, ్రాప్త్రశీఅవూవ, జ=జుణ% వంటి థర్డ్ పార్టీ యాప్స్ కి కీలక సర్క్యులర్ జారీ చేసింది. తాజా సూచన ప్రకారం ఇకపై దేశంలో వినియోగంలో ఏడాది పాటు వినియోగంలో లేని యూపీఐ ఐడీలు డీయాక్టివేట్ కానున్నాయి. ఖాతాదారులు తమ పాత నంబర్‌ను బ్యాంకింగ్ సిస్టమ్ నుంచి తొలగించకుండా వారి మొబైల్ నంబర్‌ను మార్చుకున్నట్లయితే పొరపాటున పాత నంబర్లకు తప్పుగా డబ్బు పంపటాన్ని నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్క్యులర్ పేర్కొంది. చట్టబద్ధమైన 90 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత కొత్త సబ్‌స్క్రైబర్‌లకు డియాక్టివేట్ అయిన మ్నొబైల్ నంబర్లను తిరిగి కేటాయించకుండా మొబైల్ ఫోన్ సర్వీస్ ప్రొవైడర్లను నిరోధించలేమని ఇటీవల సుప్రీంకోర్టు పేర్కొన తరుణంలో వినియోగదారుల పేమెంట్స్ భద్రత నిమిత్తం తాజా నిర్ణయం తీసుకోబడింది. ఎన్పీసీఐ తాజా నిబంధనలను యూపీఐ సర్వీస్ ప్రొవైడింగ్ ఫిన్ టెక్ కంపెనీలు దేశంలో డిసెంబర్ 31 నుంచి కొత్త రూల్స్ అమలు చేయాల్సి ఉంటుంది. ఇదే క్రమంలో బ్యాంకులు %ఖూ×% యాప్‌ల నుంచి ఏడాది పాటు ఎటువంటి ఆర్థిక లేదా ఆర్థికేతర లావాదేవీలను నిర్వహించని కస్టమర్‌ల %ఖూ× ×ణ%లు, అనుబంధిత %ఖూ×% నంబర్లు, ఫోన్ నంబర్లను గుర్తించాలని పేర్కొంది. %ఖూ× ×ణ%లు మరియు బ్లాక్ చేయబడిన ఫోన్ నంబర్‌లపై ఇన్‌వర్డ్ క్రెడిట్ ఉన్న కస్టమర్‌లు %ఖూ×% మ్యాపర్ లింకేజ్ కోసం వారి యూపీఐ యాప్‌లలో మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రానున్న కాలంలో మారిన నిబంధనల ప్రకారం యూపీఐ యాప్స్ 'పే-టు-కాంటాక్ట్', 'పే టు మ్నొబైల్ నంబర్' ప్రారంభించే ముందు రిక్వెస్టర్ వాలిడేషన్ నిర్వహిస్తాయి. దేశంలో డిజిటల్ చెల్లింపులను, సురక్షితమైన లావాదేవీల అనుభవాన్ని నిర్ధారించడానికి కస్టమర్‌లు బ్యాంకింగ్ వ్యవస్థలో తమ సమాచారాన్ని క్రమం తప్పకుండా సమీక్షించుకుంటూ, ధృవీకరించుకోవాల్సి ఉంటుంది.

హిందూజా చేతికి అనిల్ అంబానీ కంపెనీ..

RBI గ్రీన్ సిగ్నల్..

ఒకప్పుడు దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల జాబితాలో అనిల్ అంబానీ ఒకరుగా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే వ్యాపారాలు కుప్పకూలటంతో ఆయన కంపెనీలు దివాలా తీశాయి.

బిలియనీర్ సైతం పేదవాడిగా మారిపోయారు.

అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ క్యాపిటల్ కంపెనీ రిజల్యూషన్ ప్లాన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆమోదించింది. రిజర్వ్ బ్యాంక్ తాజా చర్యతో హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్(%××ఞూ%) రిలయన్స్ క్యాపిటల్ కొనుగోలుకు మార్గం సుగమమైంది. మరోవైపు రిలయన్స్ క్యాపిటల్ స్టాక్ బీఎస్ఈ ఇండెక్స్‌లో ట్రేడింగ్ పరిమితం చేయబడిన సంగతి తెలిసిందే.

అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ క్యాపిటల్ స్టాక్ మార్కెట్‌కు కావటంతో పరిపాలనా సమస్యల దృష్యా రిలయన్స్ క్యాపిటల్ బోర్డును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నవంబర్ 29, 2021న రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ(%జ×ఞ%)కి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ నాగేశ్వరరావు వైని నిర్వాహకుడిగా నియమించింది.

ఫిబ్రవరి 2022లో రిలయన్స్ క్యాపిటల్ విక్రయానికి ఆర్‌బీఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బిడ్లను ఆహ్వానించింది. దీంతో దేశంలో మూడవ అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా ఉన్న రిలయన్స్ క్యాపిటల్ వ్యాపారాన్ని హిందుజా గ్రూప్ చేజిక్కించుకునేందుకు రంగంలోకి దిగింది.

అడ్మినిస్ట్రేటర్ నవంబర్ 17, 2023 లేఖ ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అందిన గ్రీని సిగ్నల్ గురించి వెల్లడించింది. అప్పుల ఊబిలో ఉన్న కంపెనీ కొనుగోలుకు హిందూజా గ్రూప్ రూ.9,650 కోట్లు వెచ్చించేందుకు ఆఫర్ చేసి అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. చెల్లింపుల్లో డిఫాల్ట్

ఆకాశనంటుతున్న ధరలు.. హోటల్ గదికే రూ. 2 లకలు!

క్రికెట్ ?ప్రపంచం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన తరుణం రానే వచ్చింది. మరికొన్ని గంటల్లో వన్డే ప్రపంచకప్-2023 ఫైనల్ జరుగనుంది. తుదిపోరులో పటిష్ట టీమిండియా- మేటి జట్టు ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది.

గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇరవై ఏళ్ల తర్వాత టీమిండియా- ఆసీస్‌లు మరోసారి ప్రపంచకప్ ఫైనల్లో తలపడటం మరో విశేషం.
ఈ నేపథ్యంలో దారులన్నీ అహ్మదాబాద్ వైపే సాగుతున్నాయి. దీంతో వ్యాపార వర్గాలు వరల్డ్‌కప్ ఫీవర్‌ను క్యాష్ చేసుకునే పనిలో పడ్డాయి. విమాన టిక్కెట్ల ధరలతో పాటు హోటల్ గదుల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. సాధారణంగా అహ్మదాబాద్‌లో సాదాసీదా డార్మెటరీ, మోస్తరు గదులున్న హోటళ్లలో రేట్లు కేవలం రూ.1000, మహా అయితే రూ. 3000 ఉండేవి. కానీ... క్రికెట్ అభిమానుల తాకిడి నేపథ్యంలో ఈ రేట్లు అమాంతం రూ. 20 వేలు, నుంచి 50 వేలకు పెరిగిపోయాయి. ఏసీ, లగ్జరీ సదుపాయాలంటే ఆ రేటు ఇక చెప్పాల్సిన పనేలేదు. లక్షకు అటు ఇటుగానే ఉండనుంది.

అలాగే అత్యంత పరిమితంగా 5000 అటు ఇటుగా

ఉన్న త్రీస్టార్, ఫైవ్‌స్టార్ హోటళ్లలో బస చేయాలంటే రూ. 2 లక్షలదాకా వెచ్చిం చాల్సిందే. నిజం చెప్పాలంటే ఫైనల్ జరుగుతుంది ముంబైలో కాదు... అహ్మదాబాద్‌లో కాబట్టి చిన్నా, చితక హోటళ్లు, డార్మెటరీ బెడ్లు అన్నీ కలుపుకున్నా 10 వేలకు మించవు. కాబట్టే రేట్లు రాకెట్లలా దూసుకెళ్తున్నాయి. అదీ సంగతి.. మరి క్రికెట్ వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌ను నేరుగా వీక్షించాలంటే జేబుకు ఆ మాత్రం చిల్లుపడాల్సిందే అంటారా?!
ఈ విషయం గురించి గుజరాత్ ఫెడరేషన్ ఆఫ్ హోటల్, రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేంద్ర సోమాని పీటీఐతో మాట్లాడుతూ.. "వరల్డ్‌కప్ ఫీవర్ కేవలం ఇండియాకే పరిమితం కాదు కదా! దుబాయ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి విదేశాల నుంచి కూడా అభిమానులు ఇక్కడికి వస్తున్నారు.
అహ్మదాబాద్‌లో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటల్స్‌లో కలిపి దాదాపు 5 వేల గదులు అందుబాటులో ఉన్నాయి. చిన్నాచితకా హోటళ్లన్నీ కలుపుకొని మొత్తం 10 వేల వరకు ఉంటాయి. మరి నరేంద్ర మోదీ స్టేడియంలో సీట్ల సామర్థ్యమేమో లక్షా ఇరవై వేల వరకు ఉంటుంది. కాబట్టే పరిస్థితి ఇలా ఉంది" అని పేర్కొన్నారు.

విజేతను నిర్ణయించేది ఈ ఐదుగురే..

ఐసీసీ పోస్ట్ వైరల్

వన్డే ప్రపంచ కప్ ఫైనల్ కోసం కోట్లాది మంది అభిమానులు ఎదురుచూస్తున్నారు. మెగా టోర్నీలో ఒక్క ఓటమెరుగని భారత జట్టుమూడోసారి ట్రోఫీని ముద్దాడేందుకు అడుగు దూరంలో నిలవగా..
ఐదుసార్లు చాంపియన్ ఆస్ట్రేలియా
వన్డే ప్రపంచ కప్ ఫైనల్ కోసం కోట్లాది మంది అభిమానులు ఎదురుచూస్తున్నారు. మెగా టోర్నీలో ఒక్క ఓటమెరుగని భారత జట్టుమూడోసారి ట్రోఫీని ముద్దాడేందుకు అడుగు దూరంలో నిలవగా.. ఐదుసార్లు చాంపియన్ ఆస్ట్రేలియా గట్టి పోటీనివ్వాలని భావిస్తోంది. అయితే.. అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో టీమిండియా టాపార్డర్‌కు, కంగారూ జట్టు బౌలింగ్ యూనిట్ మధ్య ఆసక్తికర పోరు ఖాయమంటున్నారు విశ్లేషకులు.
ఆదివారం అహ్మదాబాద్‌లో ఐదుగురి మధ్య 'నువ్వా నేనా' అనే రేంజ్‌లో ఫైట్ సాగుతుందని శనివారం ఐసీసీ ఒక పోస్ట్ పెట్టింది. విరాట్ కోహ్లీ హేజిల్‌వుడ్, రోహిత్ శర్మ మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్ గ్లెన్ మాక్స్‌వెల్, స్టీవ్ స్మిత్ రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ %ఖూ% డేవిడ్ వార్నర్ పోరు టైటిల్ విజేతను నిర్ణయిస్తుందని ఐసీసీ తెలిపింది.

ఈ సారి వరల్డ్‌కప్ టీమిండియాదే.. ఎలా అంటే?

మూడో వన్డే ప్రపంచకప్ టైటిల్‌కు టీమిండియా మరో అడుగు దూరంలో ఉంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్ పోరులో ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తెల్చుకోనుంది. 20 ఏళ్ల తర్వాత ఆసీస్-భారత్ జట్లు వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో తలపడనున్నాయి. తుదిపోరులో ఆసీస్‌ను చిత్తు చేసి.. 12 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని రోహిత్ సేన భావిస్తోంది. అయితే ఇప్పుడు ఎక్కడ చూసిన వరల్డ్‌కప్ ఫీవరే కన్పిస్తోంది. ఇప్పటికే ప్రపంచం నలుమూలల నుంచి అభిమానులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ఇక ఇది ఇలా ఉండగా.. వరల్డ్‌కప్ నేపథ్యంలో ఓ పాత సెంటిమెంట్‌ను అభిమానులు తెరపైకి తెచ్చారు. ఈ సారి టీమిండియా కచ్చితంగా విజయం సాధిస్తుందని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.

ఆ సెంటిమెంట్ ఏంటంటే?

ఫైనల్ మ్యాచ్‌కు ముందు భారత్-ఆస్ట్రేలియా కెపెన్లు రోహిత్ శర్మ, కమ్మిన్స్ అహ్మదాబాద్‌లోని ప్రఖ్యాత అదాలజ్ స్టెప్‌వెల్ వద్ద ట్రోఫీతో ఫోటోలకు ఫోజులిచ్చారు. ఈ క్రమంలో ట్రోఫీకి కుడివైపు రోహిత్ శర్మ ఉండటంతో.. టీమిండియాదే వరల్డ్‌కప్ అని అభిమానులు ఫిక్స్ అయిపోయారు.

ఎందుకంటే.. గత మూడు వరల్డ్‌కప్ టోర్నీల్లో కూడా ఈ విధంగా కూడివైపు ఉన్న కెప్టెన్లే తమ జట్టును విజేతగా నిలిపారు. 2011 వరల్డ్‌కప్ ఫైనల్‌కు ముందు కూడా ట్రోఫీతో కెప్టెన్లు ఫోటోలు దిగినప్పుడు భారత సారథి ఎంఎస్ ధోని.. ట్రోఫీకి కుడి వైపే నిలుచుని ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచకప్‌ను టీమిండియా సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

కత్రీనాతో కలిసి డ్యాన్స్ చేసిన సల్మాన్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ఫ్రాంఛైజీ సినిమాలకు క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇదే జోనర్‌లో వచ్చిన టైగర్ 3 మరోసారి ఈ క్రేజ్‌ను బాక్సాఫీస్‌ను రుచి చూపించింది. మనీశ్ శర్మ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం టైగర్ 3 . కత్రినాకైఫ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించిన టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిల్తుస్తోంది. ఇక సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోన్న నేపథ్యంలో ప్రేక్షకులు, అభిమాన లోకానికి ధన్యవాదాలు తెలియజేశాడు సల్మాన్ ఖాన్. ఈ నేపథ్యంలోనే టైగర్ టీమ్ అంతా ముంబయిలోని ఓ థియేటర్‌కు వెళ్లి సందడి చేసింది. ఇక అభిమానుల కోరిక మేరకు టైగర్ 3 సినిమాలోని ఒక పాటకు సల్మాన్ ఖాన్ ? కత్రినాకైఫ్ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. టైగర్ 3 ఇప్పటివరకు గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.30 కోట్లు వసూళ్లు రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.220 కోట్లకు పైగా.. ఓవర్సీస్ నుంచి 80 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. టైగర్ ఫ్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వచ్చిన సినిమా కావడం, అంచనాలకు టైగర్3 ఏ మాత్రం తగ్గకపోవడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు.

సొంతంగా యూట్యూబ్ ప్రారంభించిన నాగచైతన్య

ఈ ఏడాది కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ప్రస్తుతం చందూమొండేటి దర్శకత్వంలో 23 సినిమాతో బిజీగా ఉన్నాడు. చైతూ ఓ వైపు ప్రొఫెషనల్‌గా బిజీగా ఉంటూనే.. మరోవైపు సొంతంగా యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించాడు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు తమకు సంబంధించిన విశేషాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంటున్న విషయం తెలిసిందే. ఎక్స్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌తోపాటు యూట్యూబ్ ద్వారాను ప్రేక్షకులకు చేరువలో ఉంటున్నారు. వారికి సంబంధించిన చిత్ర ప్రమోషన్స్‌ను కూడా ఈ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి చైతూ వచ్చి చేరాడు. 'అక్కినేని నాగచైతన్య' పేరుతో ఛానల్‌ను రూపొందించి ఆయన.. అందులో శుక్రవారం ఓ వీడియో పోస్ట్ చేశాడు. యూట్యూబ్ ప్రపంచంలోకి అడుగుపెట్టానంటూ వెల్లడించాడు. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర జవాబులు ఇచ్చాడు. ఇందులో భాగంగా ఓ నెటిజన్ 'జుట్టు, గడ్డం పెంచడానికి కారణం తెలుసుకోవచ్చా..?' అని ప్రశ్నించాడు. దీనికి చైతూ బదులిస్తూ.. ఆరు నెలలుగా జాబ్ లేదని, ఇంట్లో ఖాళీగా ఉంటున్నట్లు చెప్పాడు. పనేంలేక జుట్టు, గడ్డం పెంచినట్లు సరదాగా సమాధానమిచ్చాడు. ఆ తర్వాత తాను హీరోగా నటిస్తున్న చందూ మొండేటి తెరకెక్కించనున్న చిత్రం కోసం పెంచినట్లు క్లారిటీ ఇచ్చాడు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న NC23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో చైతూ నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు ధూత తెలుగు, హిందీ, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో ప్రైమ్‌లో డిసెంబర్ 1 స్ట్రీమింగ్ కానుందని ఇప్పటికే అప్‌డేట్

నా జీవితానికి అర్థం మీరు

: నయనతారా

లేడీ సూపర్ స్టార్ నయనతార నేడు తన 39వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా నయన్‌కు తోటి తారలు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా భర్త విఘ్నేష్ శివన్ కూడా నయన్‌కి స్పెషల్‌గా విషెస్ తెలిపారు. తనపై ఉన్న ప్రేమను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు. 'హ్యాపీ బర్త్‌డే నయనతార. లవ్ యూ మై ఉయిర్, ఉలగం. నా జీవితం యొక్క అందం, అర్థం మీరు.. మీ సంతోషమే' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో వీడియో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. సుమారు ఏడేళ్లపాటు ప్రేమలో ఉన్న నయనతార, విఘ్నేశ్ శివన్ పెద్దల అంగీకారంతో గతేడాది జూన్ 9వ తేదీన వివాహబంధంతో ఒక్కటయ్యారు. మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. పిల్లలకు ఉయిర్ రుద్రోనిల్ ఎన్ శివన్, ఉలగ్ దీవిక్ ఎన్ శివన్ అని నామకరణం కూడా చేశారు.

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటీమణుల్లో టాప్ ప్లేస్‌లో ఉంటుంది నయనతార . గ్లామరస్ పాత్రలు చేస్తూ.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటిస్తూ లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది. తాజాగా 'జవాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇక నేడు నయనతార పుట్టినరోజు. 1984 నవంబర్ 18న ముంబైలో పుట్టిన ఈ ముద్దుగుమ్మ.. నేటితో 38 ఏళ్లు పూర్తిచేసుకుని 39లోకి అడుగుపెట్టింది. కాగా.. నయన్ బర్త్‌డే సందర్భంగా పలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే.. నయన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

ఆయన సలహాలు వింటా మెహరీన్

'కృష్ణగాడి వీరప్రేమగాథ' సినిమాలో మెహరీన్‌ను చూసిన అందరూ కాజల్ చెల్లెలా? అనే అనుమానం వ్యక్తం చేశారు. బొద్దుగా, ముద్దుగా ఆ సినిమాలో చాలా అందంగా కనిపించింది మెహరీన్. ఆ తర్వాత ఏమైందో.. బొద్దుగా ఉంటే అవకాశాలు రావని ఎవరైనా చెప్పారేమో తెలియదు కానీ.. ఉన్నట్టుండి తగ్గిపోయి సన్నగా తయారైంది. ఓ దశలో జీరో సైజ్‌కి మారిపోయింది కూడా. నిజానికి బొద్దుగా ఉన్నప్పుడున్న అందం సన్నబడ్డాక కనిపించడంలేదని చాలామంది అభిప్రాయపడ్డారు. ఇక రీసెంట్‌గా విడుదలైన 'స్పార్క్ లైఫ్' సినిమాలో మెహరీన్ అటు బొద్దుగా కాకుండా, ఇటు సన్నగా లేకుండా మధ్యస్థంగా ముద్దుగా కనిపించింది. ఇటీవలే ఆమె దర్శకుడు మారుతిని కలిసింది. మెహరీన్‌ను చూసిన మారుతీ.

. 'ఇప్పుడు చాలా బావున్నావు. నా 'మంచిరోజులు వచ్చాయి' సినిమాలో చాలా సన్నగా ఉన్నావు. ఇదే మెయింటెయిన్ చెయ్' అన్నాడట. మారుతీ సలహాని పాటిస్తానని, ఇకనుంచి ఇదే లుక్‌ని మెయింటెయిన్ చేస్తానని అభిమానులకు మాట ఇచ్చేసింది మెహరీన్.

అవేవీ నన్ను బాధించలేవు

అలియాభట్

రణబీర్‌కి లిప్‌స్టిక్ నచ్చదు. నేను వేసుకుంటే కూడా ఊరుకోడు. తీసేయ్‌మని గొడవ చేస్తాడు. ఆ విషయాన్నే ఓ ఇంటర్వ్యూలో చెప్పాను. దానికి పెడార్థాలు తీస్తూ రణబీర్ నన్ను వేధిస్తున్నాడని ఏవేవో రాసేశారు. నిజానికి రణబీర్ చాలామంచి మనిషి. నన్ను చాలా బాగా చూసుకుంటాడు. నాపై రాసినా నేను బాధపడను. అవి నన్ను బాధించలేవుకూడా. కానీ తనపై రాశారు. అప్పుడు మాత్రం బాధ అనిపించింది' అని అలియాభట్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల ఆమె కరణ్‌జోహార్ టాక్‌షో 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో కరీనాకపూర్‌తో కలిసి పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-'చేతిలో ఫోన్ ఉన్న ప్రతివాడూ ప్రస్తుతం జర్నలిస్టే. రూమర్లు పుట్టిస్తూనే ఉంటారు. నేను సన్నగా మారటానికి, నా చర్మాన్ని తెల్లగా మార్చుకోటానికి కొన్ని సర్జరీలు చేయించుకున్నానంట. ఆమధ్య ఈ వార్త సోషల్‌మీడియాలో బాగా ట్రోల్ అయింది. ఇలాంటివి చదువుతూ రణబీర్, నేనూ ఇంట్లో మంచి టైంపాస్ చేస్తుంటాం. నిజంగా వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి' అంటూ చెప్పుకొచ్చింది